teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్
నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 177 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 25 డిసెంబర్ 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## ఆరావళి రక్షణకై కేంద్రం సంచలన నిర్ణయం

పర్వత శ్రేణుల్లో మైనింగ్‌పై పూర్తిస్థాయి నిషేధం
మైనింగ్ కార్యకలాపాలకు బ్రేక్ వేస్తూ కేంద్రం గెజిట్ విడుదల.



05

## భద్రాద్రి జిల్లాలో భారీ గంజాయి పట్టివేత

రూ. 98 లక్షల విలువైన మత్తు పదార్థం స్వాధీనం
అశ్వారావుపేట హైవేపై పోలీసుల మెరుపు దాడి
తనిఖీలను తప్పుదోవ పట్టించేందుకు నిందితుల స్కెచ్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీసులు భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అశ్వారావుపేట–ఖమ్మం నేషనల్ హైవేపై అచ్యుతాపురం స్టేజి వద్ద జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఈ కీలక పట్టుబాటు జరిగింది. అనుమానాస్పదంగా కనిపించిన తమిళనాడు రిజిస్ట్రేషన్ నంబర్

మిగతా 2 లో

## సర్కారు దవాఖానాల్లో సరికొత్త సంస్కరణలు

- 'హీలింగ్ జోన్ల'గా మార్చేందుకు ప్రభుత్వం భారీ కసరత్తు
- పేషెంట్ అటెండర్లకు డీఎంఈ నరేంద్ర కుమార్ కీలక విజ్ఞప్తి.



02



# మరింత చలి

## తెలంగాణను వణికిస్తున్న చలి



ఐదు రోజుల పాటు హై అలర్ట్
సింగిల్ డిజిట్‌కు పడిపోతున్న ఉష్ణోగ్రతలు
డిసెంబర్ 25 నుంచి 28 వరకు పెరగనున్న చలి తీవ్రత



## మేడారంలో రివర్స్ స్వస్తిక్ వివాదం

రివర్స్ స్వస్తిక్ గుర్తుపై వివాదం చేయవద్దని మంత్రి విజ్ఞప్తి
గిరిజన సంప్రదాయంపై మంత్రి సీతక్క కీలక వివరణ

.. వివరాలు 2లో



## అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖరారు

ఈ నెల 29 నుంచి ఉభయ సభలు
ఆర్టికల్ 174(1) ప్రకారం గెజిట్ జారీ చేసిన జిష్ణు దేవ్ వర్మ


.. వివరాలు 2లో




## నియామక ఉత్తర్వుల రద్దుకు హైకోర్టు నిరాకరణ

సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ పాటించాలని సూచన
వచ్చే నెల 20వ తేదీకి విచారణ వాయిదా

.. వివరాలు 5లో



## తెలంగాణలో 2,322 నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీ

ఫస్ట్ ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ విడుదల

.. వివరాలు 5లో

## ప్యూరిఫైయర్లపై 18 శాతం జీఎస్టీ ఎందుకు..?



- కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసిన ఢిల్లీ హైకోర్టు
- ఎయిర్ ప్యూరిఫైయర్లను వైద్య పరికరాల జాబితాలోకి చేర్చాలి
- ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేసిన ధర్మాసనం

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): ఢీల్లీలో రోజురోజుకూ దిగజారుతున్న గాలి నాణ్యతపై ప్రజల్లో ఆందోళనలు పెరిగిపోతున్నాయి. అసలు బయటకు రావాలంటేనే ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఢిల్లీ హైకోర్ట్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రజలకు పీల్చుకోవడానికి కనీసం స్వచ్ఛమైన గాలిని కూడా

మిగతా 2 లో




## మెట్రో ఫేజ్-4 విస్తరణకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్

రూ.12,015 కోట్ల కేటాయింపు

న్యూ ఢిల్లీ, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ భేటీ సాయంత్రం ముగిసింది. సమావేశంలో ప్రధానంగా ఢిల్లీ మెట్రో విస్తరణకు సంబంధించి ముఖ్యమైన

మిగతా 2 లో

## కేసీఆర్ ఫ్యామిలీకి అధికారం ఇక కలే



- నేనున్నంత వరకు వాళ్ళు రాలేరు
- బీఆర్ఎస్ చరిత్ర ముగిసిందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
- 80 సీట్లతో మళ్ళీ అధికారంలోకి వస్తాం
- కేసీఆర్ కుటుంబానికి సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సవాల్

02

## చేనేత సంక్షోభంపై కవిత గళం

భూదాన్ పోచంపల్లిలో నేతన్నలతో కలిసి ధర్నా
నేతన్నల జీవితాలతో చెలగాటం: కవిత ఆరోపణ




02

## కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

కోస్గీ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ
గాంధీజీ బాటలో గ్రామ వికాసమే లక్ష్యం
నూతన సర్పంచ్‌లకు సీఎం దిశానిర్దేశం

# మరింత చలి



హైదరాబాద్, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): చలికాలం చలి కాకపోతే వేడి ఉంటుందా అని వెటకారాలు వద్దండీ.. చలి కాలంలో చలే ఉంటుంది. కాకపోతే ఈ సారి చలి గజ గజ వణికిస్తుంది. హైదరాబాద్ సిటీనే కాదు. తెలంగాణ రాష్ట్రం అంతా టెంపరేచర్ సింగిల్ డిజిట్ కు పడిపోతుంది. జీరోకు దగ్గరగా వచ్చేస్తోంది రోజు రోజుకు ఉష్ణోగ్రతలు. రాబోయే నాలుగు రోజులు.. అంటే ఈ వీకెండ్ అంతా.. 2025, డిసెంబర్ 25 నుంచి 28వ తేదీ వరకు చలి మరింత పెరగనున్నట్లు వాతావరణ శాఖ అలర్ట్ ఇచ్చింది. తెలంగాణలో ఇప్పటికే సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీల తక్కువ టెంపరేచర్ నమోదు అవుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో సింగిల్ డిజిట్ కు పడిపోతుంది. హైదరాబాద్ సిటీ శివార్లలో చలి తీవ్రతతోపాటు చలి గాలులు వీస్తాయని స్పష్టం చేసింది వెదర్ డిపార్ట్ మెంట్. ఉదయం వేళల్లో పొగ మంచు ఎక్కువగా కురుస్తుందని.. వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది వాతావరణ శాఖ. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రతపై ఎల్లో, ఆరంజ్ అలర్ట్స్ జారీ చేసింది హైదరాబాద్ వాతావరణ కేంద్రం. ఎల్లో అలర్ట్ జిల్లాలు : నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, జనగాం, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, వికారాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో చలి ఎక్కువగా ఉండే అవకాశం. ఎల్లో అలర్ట్ అంటే 10 నుంచి 15 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రత నమోదు అవుతుంది. ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో ఆరంజ్ అలర్ట్. అంటే ఈ జిల్లాల్లో 5 నుంచి 10 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదు అవుతుంది. ఓవరాల్ గా తెలంగాణ అంతటా.. రాబోయే మూడు, నాలుగు రోజులు.., అంటే డిసెంబర్ 28వ తేదీ వరకు సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీలు ఉష్ణోగ్రత తక్కువ నమోదు అవుతుంది. ఇక రాత్రులు బయటకు వస్తే గజగజ వణికిపోవటమే.. అత్యవసరం అయితేనే బయటకు రండి అని స్పష్టం చేస్తుంది వాతావరణ శాఖ రిపోర్ట్.

## కేసీఆర్ ఫ్యామిలీకి అధికారం ఇక కలే



తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): రాసి పెట్టుకోండి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 80కి పైగా సీట్లతో అధికారంలోకి వస్తాం.. కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుకు ఇదే మా సవాల్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నేను రాజకీయాల్లో ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీని అధికారంలోకి రానివ్వనని ఛాలెంజ్ చేశారు. కేసీఆర్ కుటుంబానికి అధికారం ఇక కల అని అన్నారు. బీఆర్ఎస్, కేసీఆర్ ఇక గతమేనని.. తెలంగాణ ఫ్యూచర్ ఇక కాంగ్రెస్సేనని పేర్కొన్నారు. కేటీఆర్ నువ్వెంత.. నీ స్థాయి ఎంత.. నేను నీకు భయపడతాని అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. దుమ్ముంటే కోసుకోండి బిడ్డా.. రాజకీయం అంటే ఏంటో చూపిస్తానని హెచ్చరించారు. బుధవారం (డిసెంబర్ 24) నారాయణపేట జిల్లా కోస్గిలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో కొడంగల్ నియోజకవర్గంలో కొత్తగా గెలుపొందిన సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరై 180 మంది సర్పంచ్‌లు, 180 మంది ఉప సర్పంచ్‌లు, 1,739 మంది వార్డు సభ్యులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మీరు ఎన్ని రోజులంటే అన్ని రోజులు అసెంబ్లీ పెడతాం.. పార్టీ ఆఫీస్‌లో మాట్లాడుకోవడం కాదు.. అసెంబ్లీకి రావాలన్నారు.అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా అని సవాల్ విసిరారు. ప్రజలకు వాస్తవాలు తెలియాల్సి అవసరం ఉందన్నారు. మేం ప్రజల కోసం పని చేస్తున్నామని.. మా కాళ్లలో కట్టెలు పెట్టొద్దని బీఆర్ఎస్ నేతలను హెచ్చరించారు. కష్టం అంటే నాకు తెలుసని.. నాతో తమాషా వద్దని వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రానికి పెద్దకొడుకుగా పని చేస్తున్నానని.. బీఆర్ఎస్ పదేండ్ల విధ్వంసాన్ని బాగు చేసేందుకు కొంచెం టైమ్ పడుతుందన్నారు.

## కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం



తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): కొడంగల్ నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం నారాయణపేట్ జిల్లా కోస్గీ పర్యటన సందర్భంగా కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లను ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ దేశ పునాదులు గ్రామాల్లో ఉన్నాయని గాంధీ చెప్పారని గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. నిరుపేదలకు సంక్షేమ పథకాలు చేరినప్పుడే నిజమైన పాలన అందుబాటులోకి వస్తుందని అన్నారు. కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా నిలబెట్టిన నాయకులను అభినందిస్తున్నానని తెలిపారు. కొడంగల్ సమస్యల పరిష్కారానికి తమ సోదరుడు తిరుపతి రెడ్డిని అందుబాటులో ఉంచానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. ప్రతి గ్రామం, తండాకు రోడ్లు పూర్తి చేస్తామని, గ్రామాల్లో విశ్వాసాన్ని నిలబెట్టుకుని సర్పంచ్‌లో ప్రజా సేవలో నిమగ్నం కావాలన్నారు. గుడి, బడి, తాగునీరు, పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు అందజేస్తామని హామీ ఇచ్చారు. నిరుద్యోగులకు ఇండస్ట్రియల్ పార్కులను అభివృద్ధి చేస్తామని అన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని వేరే పార్టీ నుంచి గెలిచారనే వివక్ష ఎక్కడా చూపించొద్దని విజ్ఞప్తి చేశారు. చిన్న చిన్న సమస్యలు, విభేధాలు ఉంటే పక్కన పెట్టాని అన్నారు. త్వరలోనే ఎస్‌డీఎఫ్ నుంచి చిన్న గ్రామాలకు రూ.5 లక్షలు, పెద్ద గ్రామాలకు రూ.10 లక్షలు ఇస్తామని అన్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులకు సంబంధం లేకుండా ప్రతి పంచాయతీకి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.

## సర్కారు దవాఖానాల్లో సరికొత్త సంస్కరణలు




తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని ప్రభుత్వ ఆసుపత్రులను కేవలం చికిత్సా కేంద్రాలుగానే కాకుండా, రోగులకు పూర్తి సురక్షితమైన, ఆరోగ్యకరమైన హీలింగ్ జోన్లుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. ఆసుపత్రుల్లో పారిశుధ్యం, భద్రత ప్రమాణాలను పెంచేందుకు సరికొత్త సంస్కరణలు అమలు చేస్తున్నట్లు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ నరేంద్ర కుమార్ వెల్లడించారు. ఆసుపత్రిలో పారిశుధ్యం, భద్రత కోసం ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ హాస్పిటల్ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఇటీవల కొన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎలుకల సమస్య వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. దీనిపై డీఎంఈ స్పందిస్తూ.. ఆసుపత్రి సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నప్పటికీ, రోగుల బంధువులు వార్డుల్లోనే ఆహారం తినడం, మిగిలిపోయిన పదార్థాలను అక్కడే పారవేయడం వల్ల ఎలుకల బెడద పెరుగుతోందని విశ్లేషించారు. ఈ సమస్యను రూపుమాపేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగా ఆస్పత్రి భవనాల్లోని పగుళ్లు, రంధ్రాలను సిమెంట్‌తో శాశ్వతంగా మూసివేస్తున్నామని తెలిపారు. అత్యంత కీలకమైన ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూలు, లేబర్ రూమ్లలో జీరో గ్యాప్ సీలింగ్ విధానాన్ని పాటిస్తూ పూర్తి స్టెరిలైజేషన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కిటికీలు, వెంటిలేటర్లు, డ్రైనేజీ వంటి పనిలన్నిటినీ వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ముఖ్యంగా వార్డుల్లో పేషెంట్ అటెండర్లు భోజనం చేయడంపై కఠిన నిషేధం విధిస్తున్నామని.. దీనికి ప్రజలు సహకరించాలని నరేంద్ర కుమార్ విజ్ఞప్తి చేశారు. పేషెంట్ సహాయకులు క్యాంటీన్లలో మాత్రమే ఆహారం తీసుకోవాలని ఆయన గుర్తు చేశారు. ఆసుపత్రి అంతట చెత్త డబ్బాలను వినియోగిస్తున్నామని.. నిలువ ఉన్న చెత్తను ఎప్పటికప్పుడు తరలిస్తున్నామని డీఎంఈ తెలిపారు. ఈ వ్యవస్థను మానిటరింగ్ చేసేందుకు సూపర్వైజర్లను వైద్యశాఖ నియమించింది. మైకుల ద్వారా ప్రచారం, సైన్ బోర్డుల ద్వారా పారిశుధ్యంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వాసుపత్రులను పరిశుభ్రంగా ఉంచడం కేవలం అధికారుల బాధ్యతే కాదు, అది ప్రజల సామాజిక బాధ్యత కూడా. పేషంట్ల వెంట వార్డులో ఎక్కువ మంది ఉండడం అక్కడే భోజనం చేయడం పేషెంట్‌కు మంచిది కాదు. మిగిలిన ఆహారాన్ని ఎక్కడపడితే అక్కడ వదిలేయడం వల్ల కీటకాలు ఎలకల సమస్య వచ్చే ప్రమాదం ఉంది. ఆస్పత్రి నిబంధనలు పాటించి యంత్రంగానికి సహకరించాలని ప్రజలకు తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ విజ్ఞప్తి చేస్తుంది.

## ప్యూరిఫైయర్లపై 18 శాతం జీఎస్టీ ఎందుకు..?

మొదటి పేజీ తరువాయి

అందించలేనప్పుడు ప్రభుత్వాలు ప్రజలకు తమ ప్రాణాలను కాపాడుకునేందుకు కొనుక్కునే ఎయిర్ ప్యూరిఫైయర్లపై 18 శాతం జీఎస్టీ వసూలు చేయడంపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసింది. ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించడం ప్రభుత్వం చేయగలిగిన కనీస పని అని కోర్టు ఘాటుగా వ్యాఖ్యానించింది. ఎయిర్ ప్యూరిఫైయర్లు లగ్జరీ వస్తువు కాదని, వాటిని వెంటనే 'వైద్య పరికరాలు' కేటగిరీలోకి మార్చి జీఎస్టీని పూర్తిగా మినహాయించాలని కోరుతూ దాఖలైన పిటిషన్ విచారణ సమయంలో కోర్టు ఈ కీలక కామెంట్స్ చేసింది. ఢిల్లీ వంటి అత్యంత కాలుష్య నగరాల్లో ప్యూరిఫైయర్లను విలాస వస్తువులుగా చూడటం అస్సలు సరికాదని ధర్మాసనం అభిప్రాయపడింది. నగరం ఊపిరాడని స్థితిలో ఉన్నప్పుడు వీటిని లగ్జరీ వస్తువుల జాబితాలో ఎలా ఉంచుతారు? అంటూ ప్రశ్నించింది. కోర్టు తన వ్యాఖ్యల్లో ప్రజల ఆరోగ్యంపై కాలుష్య ప్రభావం గురించి ఆందోళన వ్యక్తం చేసింది. మనం రోజుకు కనీసం 21,000 సార్లు శ్వాస తీసుకుంటాం. అది మన ప్రమేయం లేకుండానే జరుగుతుంది. ఇంత కలుషిత గాలిని ఇన్ని వేల సార్లు పీల్చడం వల్ల ఊపిరితిత్తులకు జరుగుతున్న నష్టాన్ని ఒక్కసారి ఊహించండి అంటూ కోర్టు వ్యాఖ్యానించింది. ఇలాంటి దారుణ పరిస్థితుల్లో ప్రజలకు గాలిని ప్యూరిఫై చేసుకునే పరికరాలు ఎంత అవసరమో సూచించింది కోర్ట్. ప్రస్తుత కాలుష్య పరిస్థితులను ఎమర్జెన్సీగా చూడాలని కోర్టు కోరింది. కనీసం వచ్చే వారం లేదా నెల రోజుల పాటు తాత్కాలికంగానైనా జీఎస్టీ నుంచి ఎయిర్ ప్యూరిఫయర్లను మినహాయించే అంశాన్ని పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వంతో పాటు జీఎస్టీ కౌన్సిల్ ను ఆదేశించింది న్యాయస్థానం. దీనిపై తదుపరి విచారణలోగా స్పష్టమైన ఆదేశాలు తీసుకుని రావాలని అధికారులకు సూచించింది. ప్రస్తుతం ఎయిర్ ప్యూరిఫైయర్ల ధరలు మార్కెట్లో వేలల్లో ఉన్నాయి. దానిపై 18% జీఎస్టీ వల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజలు వీటిని కొనలేకపోతున్నారు. కోర్టు తీర్పు సానుకూలంగా వస్తే ధరలు తగ్గి వేలాది మందికి ఢిల్లీ వాసులకు లబ్ధి చేకూరడమే కాకుండా, శ్వాసకోశ వ్యాధులతో బాధపడే వృద్ధులకు, చిన్నపిల్లలకు పెద్ద ఊరట లభించనుంది.

## భద్రాద్రి జిల్లాలో భారీ గంజాయి పట్టివేత




మొదటి పేజీ తరువాయి

ఉన్న డీసీఎం కంటైనర్‌ను పోలీసులు ఆపి తనిఖీ చేయగా, లోపల భారీగా గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించారు. వాహనం క్యాబిన్‌లో ప్రత్యేకంగా సీక్రెట్ లాకర్ ఏర్పాటు చేసి, అత్యంత చాకచక్యంగా సుమారు 200 కేజీల గంజాయిని దాచిపెట్టినట్లు పోలీసులు తెలిపారు. పూర్తి స్థాయిలో తనిఖీలు నిర్వహించిన అనంతరం గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన గంజాయి బహిరంగ మార్కెట్లో దాదాపు రూ.98 లక్షల వరకు విలువ ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. ప్రాథమిక విచారణలో ఈ గంజాయిని ఒడిశా రాష్ట్రం నుంచి తమిళనాడులోని చెన్నైకి అక్రమంగా తరలిస్తున్నట్లు వెల్లడైంది. ఈ కేసులో నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి గంజాయితో పాటు అక్రమ రవాణాకు ఉపయోగించిన డీసీఎం కంటైనర్‌తో పాటు ఎస్కార్ట్‌గా ఉపయోగించిన కార్లను కూడా సీజ్ చేశారు. నిందితులు గంజాయి రవాణా కోసం పక్కా ప్రణాళికతో వ్యవహరించినట్లు పోలీసులు తెలిపారు. తనిఖీలను తప్పించుకునేందుకు సీక్రెట్ లాకర్ ఏర్పాటు చేయడంతో పాటు ఎస్కార్ట్ వాహనాలను ఉపయోగించినట్లు విచారణలో వెల్లడైంది. ఈ కేసుకు సంబంధించి మరికొందరు కీలక వ్యక్తులు ఉన్నారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు ఎవరైనా అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం అందిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ పట్టుబాటు జిల్లాలో డ్రగ్స్ మాఫియాపై పెద్ద దెబ్బగా పోలీసు అధికారులు పేర్కొన్నారు.

## మేడారంలో రివర్స్ స్వస్తిక్ వివాదం

హైదరాబాద్, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): స్వస్తిక్ గుర్తును విశ్వానికి చిహ్నంగా పరిగణిస్తారనే విషయం తెలిసిందే. హిందూ పురాణాల ప్రకారం స్వస్తిక్‌కు మతపరంగా ప్రాముఖ్యత ఉంది. స్వస్తిక్ అంటే శుభప్రదమైనది అని అర్థం. స్వస్తిక్ ఒక ప్రత్యేకమైన ఆకారం. ఏదైనా శుభ కార్యానికి ముందు స్వస్తిక్‌ను తయారు చేయించుకుంటారు. దీనినే గణేశుడి రూపంగా కూడా పరిగణిస్తారు. దీని ఉపయోగం ద్వారా శ్రేయస్సు, సమృద్ధి, ఏకాగ్రత వస్తుందని నమ్ముతారు. అయితే మేడారం ఆలయ నిర్మాణంలో భాగంగా స్వస్తిక్ గుర్తును రివర్స్‌లో వేశారు. తాజాగా ఇది వివాదాస్పదం కావడంతో మంత్రి సీతక్క స్పందించి వివరణ ఇచ్చారు. స్వస్తిక్ గుర్తు విషయంలో ఎవరూ ఎలాంటి వివాదం చేయొద్దు మా గిరిజన సాంప్రదాయంలో రివర్స్‌లో ఉన్న స్వస్తిక్ గుర్తునే పూజిస్తాం. రివర్స్ స్వస్తిక్ శతాబ్దాలుగా మాకు ఆచారంగా వచ్చింది. దయచేసి అందరూ అర్థం చేసుకోండి అని సీతక్క విజ్ఞప్తి చేశారు. కాగా, వచ్చే ఏడాది మేడారం మహాజాతర జరగనున్న నేపథ్యంలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క మంగళవారం మేడారం జాతర ఏర్పాట్లు, అభివృద్ధి పనులను పరిశీలించారు. తొలుత వనదేవతలు సమ్మక్క, సారలమ్మలను వారు దర్శించుకున్నారు. జాతర ఏర్పాట్లను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

## అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖరారు



తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): అధికార, విపక్ష పార్టీ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్న వేళ తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలకు గెజిట్ విడుదలైంది. ఈ మేరకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ భారత రాజ్యాంగం ఆర్టికల్ 174(1) ప్రకారం తెలంగాణ శాసనసభ ఏడో సమావేశానికి అదే విధంగా శాసనమండలి 25వ సమావేశానికి నోటిఫికేషన్ జారీ చేశారు. ఉభయ సభలు ఈ నెల 29న అసెంబ్లీ, కౌన్సిల్ హాలులో ఉదయం 10.30కి నిర్వహించనున్నట్లు అందులో పేర్కొన్నారు. అనంతరం నోటిఫికేషన్ డ్రాఫ్ట్ కాపీలను శాసనసభ సెక్రటరీ వీ. నరసింహాచార్యులు సీఎం, గవర్నర్ కార్యాలయం, హైకోర్టు, ఆడిటర్ జనరల్, జిల్లా కలెక్టర్లు, రాజ్యసభ, లోక్‌సభ సెక్రటరీలు, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, న్యాయ మంత్రిత్వ శాఖ, ఎన్నికల కమిషన్ వంటి సంస్థలకు చేరవేశారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రాజెక్టులు, నీటి కేటాయింపులు, రాష్ట్ర విభజన తర్వాత ప్రాజెక్టులపై చేసిన వ్యయం ఇలా అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించాలని సీఎం రేవంత్‌రెడ్డి యోచిస్తున్నట్లుగా తెలుస్తోంది. శాసనసభ సభ్యులందరూ విధిగా అసెంబ్లీ సెషన్స్‌కు హాజరు కావాలని అసెంబ్లీ సెక్రటరీ ఇప్పటికే సమాచారం అందజేశారు.

## మెట్రో ఫేజ్-4 విస్తరణకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ తరువాయి

నిర్ణయం తీసుకున్నారు. రూ.12,015 కోట్లు కేటాయింపుతో ఢిల్లీ మెట్రో ఫేజ్-4 విస్తరణకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లుగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. అయితే, ఢిల్లీ మెట్రో ఫేజ్-4లోని మిగిలిన కీలక కారిడార్లు అయిన రిథాలా-బర్వాలా-నరేలా-కుండ్లీని కలుపుతుంది. ఇందులో భాగంగా మొత్తం 16 కి.మీ మేర 10 అండర్ గ్రౌండ్, 3 ఎలివేటెడ్ స్టేషన్లతో మెట్రోను విస్తరించనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఢిల్లీ, హర్యానా మధ్య కనెక్టివిటీ మెరుగుపడి, రహదారులపై రద్దీ భారీగా తగ్గుతుందని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయ్యే వరకు ఢిల్లీ, హర్యానా, ఉత్తరప్రదేశ్ మధ్య మొదటి మెట్రో లైన్‌గా రెడ్ లైన్ మారనుంది. షహీద్ స్థల్ నుంచి నాథుపూర్ వరకు భారీ కనెక్టివిటీ ఏర్పడుతుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఢిల్లీ మెట్రో ఫేజ్-4 ప్రాజెక్ట్ పనులు నాలుగేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

# నూతన మహిళా సర్పంచ్‌కు ముంబైకర్ల అభినందనలు



ఆర్మూర్, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): జిల్లా నిజామాబాద్, ఆర్మూర్ మండలం రాంపూర్ గ్రామంలోని అంబేడ్కర్ సంఘం యువ నాయకులు రాజేందర్ సతీమణి సూలం లావణ్య రాంపూర్ గ్రామ సర్పంచ్ గా ఘనంగా విజయం సాధించారు. వారి గెలుపు ప్రచారానికి ముంబై మహానగరం నుంచి ప్రఖ్యాత సంస్థఐన ముంబై తెలుగు సేవా సంఘం (ఎంటిఎస్ఎస్) అధ్యక్షులు డైనమిక్ లీడర్ సూలం బాబురావు ప్రత్యేకంగా ఊరికి వచ్చి క్రియాశీలంగా ప్రచారం చేసిన విషయం విధితమే. ఫలితం లావణ్య రాజేందర్ భారీ ఓట్లతో విజయం సాధించారు. బుధవారం శుభాకాంక్షలు తెలపడానికి ముంబై తెలంగాణ బహుజన ఫోరం అనే మరో బృందం గ్రామానికి వచ్చి విజేతకు నీలి శాల్వా కప్పి అభినందనల వర్షం కుర్పించారు. ఓట్ల ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతీకలు. అయితే సకల ప్రజల సమస్యల పరిష్కారంలో గ్రామ అభివృద్ధిలో లావణ్య ముందుంటారని అథితులు ఆశభావం వ్యక్తపర్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో కాపు రాజన్న మాసం, చెందుర్ సాయన్న, సూలం విజయ, మాజీ ఓయూ విద్యార్థి నాయకులు మదారి సాయన్న, మూలనివాసి మాలజీ తదితర్లు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నియత్రన సర్వేను సందర్శించిన అబ్జర్వర్



మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): కుష్టు వ్యాధి నియత్రనలో భాగంగా రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్ బాబు, మరియు సెంట్రల్ అబ్జర్వర్ డాక్టర్ జయంత్, మహబూబాబాద్ యూపీహెచ్ పరిధిలోని గుమ్మునూరు సబ్ సెంటర్ లోని ఇటుక బట్టీల దగ్గర, క్షేత్రస్థాయి ఎలా జరుగుతుందో సర్వేను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు, క్షేత్రస్థాయిలో, ఆశాలు మరియు ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహించి, స్పర్శ లేని మచ్చ ఉన్నట్లయితే, అదేవిధంగా రాగి వర్ణము గల మచ్చలు ఉన్నట్లయితే, సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సంప్రదించాలని, కుష్టు వ్యాధి మందులు వాడినచో, అంగవైకల్యం రాకుండా ఉండునని, జిల్లాలో ఈ నెల 31వ తేదీ వరకు సర్వే నిర్వహించబడునని, దీనిని ప్రజలందరికీ అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, డీపీఎమ్ఓ వాలియా, వైద్యాధికారి మౌనిక, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించాలి

**హనుమకొండ జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ వై. వి. గణేష్**



హనుమకొండ జిల్లా, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించాలని హనుమకొండ జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ వై. వి. గణేష్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. పౌర సరఫరాలు, తూనికలు కొలతలు శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాల గురించి ఆయా శాఖల అధికారులు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ వై. వి. గణేష్ మాట్లాడుతూ సమాజంలో వినియోగదారులు తమ హక్కులను గురించి తెలుసుకుని మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. వినియోగదారులు ఎక్కువగా మోసపూరిత తూకాలతో నష్టపోవడం జరుగుతుందని అందుకు గాను తూనికలు కొలతల శాఖ తనిఖీలు నిర్వహించాలన్నారు. తప్పనిసరిగా ప్రతి సంవత్సరం తూకాల రాళ్లకు స్టాంపింగ్ వేయడం జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వినియోగదారుడు వస్తువులు కొనుగోలు చేసినప్పుడు అందుకు సంబంధించిన బిల్లులు పొందే విధంగా వినియోగదారుల్లో అవగాహన కల్పించాలన్నారు. వినియోగదారులకు హక్కులపై అవగాహన కల్పించడం ద్వారా మోసాలకు గురి అయినప్పుడు సంబంధిత రసీదులను సమర్పించడం ద్వారా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు జిల్లా స్థాయి మొదలుకొని గ్రామస్థాయి వరకు వినియోగదారులకు జరుగుతున్న మోసాలపై ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు వినియోగదారుల ఫోరమ్ అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. జిల్లా వినియోగదారుల ఫోరం సూచనలను పరిగణనలోకి తీసుకొని వ్యవస్థను బలోపేతం చేయడానికి గాను జిల్లా వినియోగదారుల ఫోరం పునరుద్ధించుటకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. డిజిటల్ న్యాయ వ్యవస్థ ద్వారా సాంకేతిక, వినూత్న పద్ధతులను ఏకీకృతం చేసి వినియోగదారుల కేసులు పరిష్కారాన్ని వేగవంతం చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లై అధికారి వాజిద్ అలీ, తూనికలు కొలతల శాఖ అధికారి వెంకటేష్,రాష్ట్ర వినియోగదారుల ఫోరం అధ్యక్షులు రతన్ సింగ్ ఠాగూర్, కార్యదర్శి సూరజ్ తో పాటు ఓరుగల్లు వినియోగదారుల ఫోరం సభ్యులు దండు యుగేందర్, బండ వివేకానంద, శోభ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటల సాగు లాభదాయకం

**పంట మార్పిడితో అధిక ఆదాయం**

**పండ్ల తోటలలో అంతర పంటలుగా కూరగాయల సాగు**

**పూత దశలో మామిడి తోటలలో తీసుకోవలసిన సస్య రక్షణ చర్యలు**



మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): బుధవారం దంతాలపల్లి, నర్సింహులపేట, చిన్నగూడురు, నెల్లికుదురు మండలాల లోని పలు గ్రామాలను జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న సందర్శించి రైతులకు పూత దశలో మామిడి తోటలలో తీసుకోవలసిన సస్య రక్షణ చర్యలు మరియు అంతర పంటల సాగు పై అవగాహన కల్పించారు. మొగ్గలను ఉత్తేజపరచి తొందరగా పూత తెప్పించడానికి డిసెంబర్ 15-20ల మధ్య నీటి వసతి ఉన్న తోటల్లో పాదుల్లో తేలిక పాటి తడి ఇవ్వటం లేదా లీటరు నీటికి పొటాషియం నైట్రేట్ 10 గ్రా, యూరియా 5 గ్రా. చొప్పున కలిపి చెట్టుపై పిచికారి చేయడం వల్ల పూపుగ్గలు దాదాపు ఒకేసారి చిగురించి పూత త్వరగా వచ్చేలా చేయవచ్చు. పచ్చిపూత దశలో అంటే పూత కాడలు బయటకు వచ్చే పూలు వికసించకుండా ఇంకా మొగ్గ దశలో ఉన్నప్పుడు. లీటరు నీటికి 0.3 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ కలిపి పిచికారి చేయడం ద్వారా తేనె మంచు పురుగులను నివారించుకోవచ్చు. పూత చుట్టు పురుగు పూతను గూడుగా ఏర్పరచుకొని, పూతను తిని విపరీతంగా నష్టపరుస్తుంది. ఇది ఆశించిన పూల గుత్తుల్లో పిందెలు ఏర్పడవు. ఈ పురుగు నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటిలో కలిపి పూల గుత్తుల పై పిచికారి వేయాలి. చల్లని రాత్రులు, వెచ్చని పగటి వాతావరణంలో పూకాడలపై, పూల మీద తెల్లని పొడి లాంటి (బూడిద తెగులు) బూజు ఏర్పడుతుంది. దీని నివారణకు పూమొగ్గలు కనిపించిన దశలో లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం కలిపి పిచికారి చేయాలి. పూత దశలో బూడిద తెగులు కనిపిస్తే లీటరు నీటికి హెక్సాకొనజోల్ 2 మి.లీ. లేదా ప్రొపికొనజోల్ 1 మి.లీ. లేదా డైనోకాప్ 1 మి.లీ. చొప్పున కలిపి పూత కాడలు తడిచేలా పిచికారి చేయాలి. పూత మాడు తెగులు నివారణకు మొగ్గ బయటకు వచ్చే దశలో 3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్, పచ్చిపూత మీద 1 గ్రా. కార్బండాజిమ్ లేదా 1 గ్రా. థయోఫినైట్ మిథైల్ ను లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి. భారతీయ ఉద్యాన పరిశోధన స్థానం, బెంగుళూరు వారు రూపొందించన ఆర్కా మ్యాంగో స్పెషల్ ను పిచికారి చేయడం వలన పూత కాతా మంచిగా ఉంటుందని బృందం తెలిపింది. మామిడి తోటలలో పూత సమయంలోనే కాకుండా వానాకాలం, యాసంగి, వేసవి కాలాల్లో నెలవారీగా చేపట్టే యాజమాన్య పద్ధతుల ప్రకారం, ఆధునిక పద్ధతులను మామిడి రైతాంగం చేపట్టి నాణ్యమైన అధిక దిగుబడులు పొందాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అధికార్లు విజయ పాల్ రెడ్డి, వై. అనిల్, జే. అఖిల్, కె. రామ్ రంజిత్, టి. నీరజ, రైతులు సలుగు రామయ్య, తాళ్ల రామ్ రెడ్డి, పుప్పాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలని, నిత్యం రోగనిరోధక శక్తికి, ఆరోగ్యంగా ఉండటానికి పోషకాలు అందించే పండ్ల తోటలు అయిన జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, సీతాఫలం, పనస, నేరేడు, అవకాడో, ఫ్యాషన్ ఫ్రూట్, కూరగాయలు, ఆకు కూరలు, మునగ, వెదురు మొదలైనవి సాగు చేయాలని తద్వారా ఎకరానికి లక్ష రూపాయలు నికర ఆదాయం పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రో ట్రే లో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలని అన్నారు.

# ఆదార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**మండల కేంద్రంలో నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం**

**ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్**

మల్లంపల్లి, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): ఆదార్ సేవలను మల్లంపల్లి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ సూచించారు. ఈ మేరకు బుధవారం మల్లంపల్లి మండల కేంద్రంలోనీ గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతన ఆధార్ సేవా కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా మల్లంపల్లి మండల ప్రజలు ఆధార్ అప్డేట్ చేసుకోవడానికి, బయోమెట్రిక్ అడ్రస్, మొబైల్ నెంబర్ అప్డేట్ చేసుకోవడానికి ములుగు జిల్లా కేంద్రం కి రావలసి వచ్చేదనీ, దీనితో ప్రజల ఇబ్బందులు గమనించి ఆధార్ సేవా కేంద్రం మంజూరు కి కృషిచేసిన ములుగు జిల్లా కలెక్టర్ మరియు మీ సేవ కమిషనర్ కి మల్లంపల్లి ప్రజల తరపున, ఐటీ శాఖ తరపున ధన్యవాదములు తెలిపారు. ఆధార్ సేవ కేంద్రం నిర్వాహకుడు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని రకాల ఆధార్ సేవలను మల్లంపల్లి మండల ప్రజలకు అందించాలని మరియు ఆధార్ సంస్థ గైడ్లైన్స్ ప్రకారం సర్వీసులు అందించాలని, ఎటువంటి పొరపాటు లేకుండా దరఖాస్తు ఆన్లైన్ నమోదు చేయాలని అన్ని రకాల ఆధార్ నమోదుకు సంబంధించి ప్లే క్సీలు ఎల్లప్పుడు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మల్లంపల్లి ఎంపీడీవో యం డి రహీముద్దీన్, మల్లంపల్లి సర్పంచ్ ల్యాధ శ్యామ్ రావు పంచాయతీ కార్యదర్శి పోలురాజు, తదితరులు పాల్గొన్నారు. అధిక రుసుము వసూలు చేస్తే 1947 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయగలరని తెలిపారు.

# కేజీబీవీ మొగుళ్లపల్లిలో వీర్ బాల్ దివాస్ వ్యాసరచన పోటీలు



మొగుళ్లపల్లి, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మొగుళ్లపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ (కేజీబీవీ) హై స్కూల్లో వీర్ బాల్ దివాస్ 26 డిసెంబర్ ని పురస్కరించుకొని ప్రత్యేకంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు, జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి సూచనలతో ఈ కార్యక్రమం జరిగింది. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ చైతన్య వీర్ బాల్ దివాస్ యొక్క చారిత్రక ప్రాధాన్యతను విద్యార్థినిలకు తెలియజేయడం, బాలికలలో ధైర్యం, దేశభక్తి, త్యాగ భావనలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు. మహిళ సాధికారత కో ఆర్డినటర్ క్రిష్ణ మాట్లాడుతూ పోటీల్లో విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొనాలని, దేశసేవ, విద్య విలువ, మహిళా సాధికారత, భేటీ బచావో భేటీ పడావో వంటి వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమం విద్యార్థినీలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలకంగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు శ్రీమతి జమున, మహిళా సాధికారత సిబ్బంది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేయు అభివృద్ధి కోసం 1000 కోట్ల రూ. కేటాయించాలి

**లేదంటే యూనివర్సిటీలో ఆందోళనలు చేపడతాం**

**మంద శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి**




హనుమకొండ కేయు, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే 1000, కోట్ల రూపాయల నిధులను కేటాయించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు బుధవారం రోజున యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అధ్యక్షతన యూనివర్సిటీ అధ్యక్షులు చెన్నూరి సాయి కుమార్ వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉస్మానియా యూనివర్సిటీ తర్వాత రాష్ట్రంలో రెండవ అతి పెద్ద యూనివర్సిటీ కాకతీయ యూనివర్సిటీ అని అన్నారు. ఈ కాకతీయ యూనివర్సిటీలో ఎంతో మంది మేధావులు చదువుకొని దేశంలో గొప్ప స్థాయిలో ఉన్నారన్నారు. ఇప్పుడు కాకతీయ యూనివర్సిటీ అనేకమైన సమస్యలతో తీవ్రమైన ఇబ్బందుల్లో కూరుకుపోయింది అన్నారు విద్యార్థులకు సరిపడా హాస్టల్స్ భవనాలు లేవన్నారు అలాగే విద్యార్థులు చదువుకునే డిపార్ట్మెంట్ భవనాలు కొన్ని శిథిల వ్యవస్థలో ఉన్నాయన్నారు. అలాగే విద్యార్థులకు కంప్యూటర్ ల్యాబ్స్ కూడా లేవన్నారు కొన్ని ల్యాబ్స్ ఉన్న పనిచేయడం లేదన్నారు యూనివర్సిటీలో రహదారులు పలుచోట్ల బాగులేవు అలాగే ఇంజనీరింగ్ విద్యార్థులు డిపార్ట్మెంట్కు వెళ్లాలంటే రెండు మూడు కిలోమీటర్ల దూరం డిపార్ట్మెంట్స్ కి నడిచి వెళ్తున్నారు అన్నారు. వారికి బస్సు సౌకర్యం కావాలి అన్నారు. యూనివర్సిటీ చుట్టు ప్రక్కల ప్రహరిగోడ లేదు అన్నారు దీని వలన యూనివర్సిటీ భూములు కొన్ని కబ్జాకు కూడా గురి అవుతున్నాయి అన్నారు. జిమ్ సెంటర్ లో ఇండోర్ స్టేడియం లో సరైన వసతులు లేవన్నారు కాకతీయ యూనివర్సిటీ తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించి ఉద్యమాన్ని ముందు ఉండి నడిపించిందన్నారు ఇంత చరిత్ర కలిగిన కాకతీయ యూనివర్సిటీ అనేకమైన సమస్యలతో ఉండడం చాలా బాధాకరమన్నారు ఇన్ని సమస్యలతో కూడుకున్న కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధి చెందాలంటే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వెంటనే స్పందించి ఇప్పుడు జరగబోయే తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో కాకతీయ యూనివర్సిటీకి 1000 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయాలన్నారు లేదంటే కాకతీయ యూనివర్సిటీలో పెద్ద ఎత్తున విద్యార్థి సంఘాలు విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయవలసి ఉంటుందని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాకతీయ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు మల్లేష్ సురాజ్ రాహుల్ ప్రణయ్ రఘు రవితేజ సమ్మయ్య శీను రమేష్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# పూజార్ల అనుమతితోనే గద్దెల తరలింపు

**పూర్వికుల పకృతి సిద్ధాంతాన్ని ఆచరిస్తున్నాం**

**సమ్మక్క తల్లి గోత్రం బండారి**

**ఆదివాసీలకు సర్వస్వం పసుపే**

**రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



తాడ్వాయి, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): మేడారంలోనీ పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల తరలింపు పూజారుల అనుమతితోనే ప్రతిష్ఠాపన చేస్తున్నామని, పూర్వికులు ఇచ్చిన ఆదేశాలతో పాటు పకృతి సిద్ధాంతాన్ని ఆచరిస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఎస్.ఎస్.తాడ్వాయి మండలంలోని మేడారంలో సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి పనులు చేపట్టగా భక్తులకు దర్శన సౌకర్యార్థం ఒకే వరుసలో నూతనంగా ఆదివాసీ సాంప్రాయాల ప్రకారం పూజారుల సంస్కృతి పద్ధతిలో గద్దెల ప్రాంతంలో చేస్తున్న పునరుద్ధరణ పనులలో భాగంగా నూతన గద్దెల మీద బుదవారం ఉదయం ఆదివాసీ డోలు చప్పుళ్ళతో, సంప్రదాయ నృత్యాలతో అంగరంగ వైభవంగా పగిడిద్దరాజు, గోవిందరాజుల ప్రతిష్ఠాపన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పునరుద్ధరణ పనులు చేపట్టే సమయంలో గిరిజన పూజారులతో అనేకసార్లు సమావేశాలు నిర్వహించి పెద్దల అభిప్రాయం తీసుకుని పూజారులను ఒప్పించడం జరిగిందని, ఒకే లైన్లో వన దేవతలు ఉండడం వలన భక్తులు దర్శనాలు చేసుకోవడానికి సులువు తరంగా



మారుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. నేడు మొదటి ఘట్టం ప్రారంభమైందని, అన్ని కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేస్తామని తెలిపారు. పూర్వకాలంలో గిరిజనులకు పసుపుతో ఎంతో బంధం ఉందని, శాస్త్రీయంగా పసుపుతో పలు వ్యాధులను నయం చేసుకునే అవకాశం ఉందని దీనిని వాడకం చేయడం వలన పూర్వం లో గిరిజనులు ఎలాంటి వ్యాధుల బారిన పడిన పసుపును వాడుకున్నారని తెలిపారు. సమ్మక్క తల్లి గోత్రం బండారి గోత్రమని, తమ ఆదివాసీల సాంప్రదాయం ప్రకారం ప్రతి పనిని కుడి నుండి ఎడమవైపు నడుస్తుందని, నవగ్రహాలు సైతం కుడి నుండి ఎడమవైపే తిరుగుతున్నాయని వివరించారు. స్వస్తిక్ ఏర్పాటు చేసే విషయంలో సైతం పకృతి సిద్ధాంతాన్ని ఆచరించామని ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. జాతరకు వచ్చే భక్తులు ఒకే వరుస క్రమంలో సులభతరంగా దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. జాతర కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా జరుపుతామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి.సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ మహేందర్ జీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, మేడారం సర్పంచ్ పిరిల భారతీ వెంకన్న, ఆదివాసి పూజారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**మల్లంపల్లి మండల కేంద్రంలో నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం**

**ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్**

మల్లంపల్లి, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): ఆదార్ సేవలను మల్లంపల్లి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ సూచించారు. ఈ మేరకు బుధవారం మల్లంపల్లి మండల కేంద్రంలోనీ గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతన ఆధార్ సేవా కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా మల్లంపల్లి మండల ప్రజలు ఆధార్ అప్డేట్ చేసుకోవడానికి, బయోమెట్రిక్ అడ్రస్, మొబైల్ నెంబర్




అప్డేట్ చేసుకోవడానికి ములుగు జిల్లా కేంద్రం కి రావలసి వచ్చేదనీ, దీనితో ప్రజల ఇబ్బందులు గమనించి ఆధార్ సేవా కేంద్రం మంజూరు కి కృషిచేసిన ములుగు జిల్లా కలెక్టర్ మరియు మీ సేవ కమిషనర్ కి మల్లంపల్లి ప్రజల తరపున, ఐటీ శాఖ తరపున ధన్యవాదములు తెలిపారు. ఆధార్ సేవ కేంద్రం నిర్వాహకుడు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని రకాల ఆధార్ సేవలను మల్లంపల్లి మండల ప్రజలకు అందించాలని మరియు ఆధార్ సంస్థ గైడ్లైన్స్ ప్రకారం సర్వీసులు అందించాలని,ఎటువంటి పొరపాటు లేకుండా దరఖాస్తు ఆన్లైన్ నమోదు చేయాలని అన్ని రకాల ఆధార్ నమోదుకు సంబంధించి ప్లే క్సీలు ఎల్లప్పుడు ఏర్పాటు చేయాలని సూచించారు.కార్యక్రమంలో మల్లంపల్లి ఎంపీడీవో యం డి రహీముద్దీన్ , మల్లంపల్లి సర్పంచ్ ల్యాధ శ్యామ్ రావు పంచాయతీ కార్యదర్శి పోలురాజు, తదితరులు పాల్గొన్నారు. అధిక రుసుము వసూలు చేస్తే 1947 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయగలరని తెలిపారు.

# మీ డబ్బు-మీ హక్కు'ను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): వివిధ కారణాల వల్ల సంవత్సరాలుగా క్లెయిమ్ చేసుకోకుండా మిగిలిపోయిన ఆర్థికపరమైన ఆస్తులను తిరిగి పొందేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన 'మీ డబ్బు %-% మీ హక్కు కార్యక్రమాన్ని జిల్లా ప్రజలు విస్తృతంగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో 'మీ డబ్బు %-% మీ హక్కు కార్యక్రమంపై వివిధ బ్యాంకులు, ప్రభుత్వ శాఖల సమన్వయంతో విస్తృతస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీ డబ్బు %-% మీ హక్కు నినాదంతో ఈ కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. ప్రజలకు చెందవలసిన కానీ ఇప్పటివరకు క్లెయిమ్ చేయని బ్యాంకు డిపాజిట్లు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు, బీమా పాలసీల రాబడులు, ఇతర ఆర్థిక సంస్థల వద్ద నిలిచిపోయిన మొత్తాలను తిరిగి పొందేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని అన్నారు. బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేయని డిపాజిట్ల వివరాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న 'ఉద్గమ్' వెబ్సైట్ ద్వారా తెలుసుకుని, సంబంధిత బ్యాంకులను సంప్రదించడం ద్వారా సులభంగా క్లెయిమ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లో సుమారు రూ.46 కోట్ల మేర అన్క్లెయిమ్ డిపాజిట్లు ఉన్నాయని కలెక్టర్ వెల్లడించారు. ఈ మొత్తాలు తిరిగి ప్రజలకు చేరితే వారి ఆర్థిక భద్రతకు, కుటుంబాల సంక్షేమానికి ఎంతో దోహదపడతాయని అన్నారు.

ప్రజల్లో అవగాహన మరింత పెంచేందుకు ఏపీఎం పరిధిలోని సీసీలు, మహిళా సమాఖ్య సభ్యులు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు గ్రామ స్థాయిలో ఇంటింటి ప్రచారం చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని వృద్ధులు, మహిళలు, నిరక్షరాస్యులు ఈ అవకాశాన్ని కోల్పోకుండా అవసరమైన సహాయం అందించాలని సూచించారు.

అలాగే ప్రభుత్వ శాఖల్లో పేరుకుపోయిన అన్ని అన్క్లెయిమ్ డిపాజిట్లను డిసెంబర్ 31లోపు తప్పనిసరిగా క్లియర్ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నిర్దేశిత గడువులోగా ప్రక్రియ పూర్తి చేయకపోతే సంబంధిత శాఖాధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని హెచ్చరించారు. అన్ని శాఖలు తమ పరిధిలో ఉన్న అన్క్లెయిమ్ డిపాజిట్ల పూర్తి వివరాలను సమగ్ర నివేదికల రూపంలో జిల్లా పరిపాలనకు సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ బ్యాంకుల్లో ఉన్న అన్క్లెయిమ్ డిపాజిట్లను విజయవంతంగా క్లెయిమ్ చేసుకున్న కుంజ భద్రమ్మ, కందుల మనమ్మ, గొప్పన బాలమ్మ, మిట్టపల్లి అహల్య, తోట అపర్ణ, సిహెచ్. పాండురంగారావు తదితర లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా చెక్కులను అందజేశారు.

అదేవిధంగా ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో వివిధ శాఖలు, బ్యాంకులకు సంబంధించిన అన్క్లెయిమ్ డిపాజిట్ల ఫారములు స్వీకరించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, అక్కడే దరఖాస్తుల పరిశీలన, మార్గదర్శనం అందించారు. ప్రజలకు అవసరమైన పత్రాలు, ప్రక్రియపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, రిజర్వ్ బ్యాంక్ ఎల్డీఓ శ్రీనివాస్, ఎస్బీఐ రీజినల్ మేనేజర్ సత్యనారాయణ, నాబార్డ్ డీడీఎం సుజిత్ కుమార్, యూనియన్ బ్యాంక్ డీజీఎం హనుమంత్ రెడ్డి, డిజిపి రీజినల్ మేనేజర్ నాగరాజు, వివిధ బ్యాంకుల మేనేజర్లు, అధికారులు, వినియోగదారులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గ్రామస్థులకు అడవిలో దొరికే వనరులతో ఉపాధి కల్పిస్తాం

**కన్నెపల్లిలో సారలమ్మ దర్శనం చేసుకున్న మంత్రి సీతక్క**



తాడ్వాయి, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): గ్రామస్థులకు స్థానికంగా అడవిలో దొరికే వనరులతో ఉపాధి కల్పిస్తాం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుదవారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలంలోని కన్నేపల్లి గ్రామంలో వృద్ధులకు, గ్రామస్తులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క పాల్గొని, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దట్టమైన అడవి ప్రాంతమైన కన్నేపల్లి గ్రామంలో చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున దుప్పట్లు, స్వేటర్లు పంపినీ చేయడం జరుగుతుందని గ్రామస్థులకు స్థానికంగా అడవిలో దొరికే వనరులతో ఉపాధి కల్పిస్తామని గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, తహసిల్దార్, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి, షాది ముభారక్ చెక్కుల పంపిణీ

**రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



ఏటూరునాగారం, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఐటిడిఎ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమములో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొని ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి లతో కలసి కన్నాయిగూడెం మండల పరిధిలోని 10 మంది, ఏటూరు నాగారం మండల పరిధిలోని 28 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఏటూరునాగారం మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద ఉన్న బి ఆర్ ఫంక్షన్ హాల్ లోఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషమని క్రిస్టియన్ మతానికి చెందిన వారికి జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, మండల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌పై అవగాహన సదస్సు

**లైఫ్ ఇన్సూరెన్స్ పై అవగాహన**

**డివిజనల్ మేనేజర్ బండి వినయ్**



కొత్తపల్లి గోరి, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గౌరీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గోరి మండలంలోని నూతనంగా ఏర్పడిన కొత్తపల్లి గ్రామపంచాయతీలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పై అవగాహన కార్యక్రమానికి డివిజనల్ మేనేజర్ బండి విజయ్అవగాహన కార్యక్రమానికి డివిజనల్ మేనేజర్ బండి వినయ్ పాల్గొని శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ వల్ల కలిగే ప్రయోజనాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పరకాల మేనేజర్ కుందారపు మధుకర్, బిడియం అల్లేమ్ నరేష్ కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు. తొలి గ్రామ సర్పంచ్ జవ్వాజి రమేష్ సన్మానించిన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డివిజనల్ మేనేజర్ బండి వినయ్. ఈ సందర్భంగా సర్పంచ్ జవ్వాజి రమేష్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీని గుర్తించి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డివిజన్ మేనేజర్ బండి వినయ్ మా యొక్క గ్రామానికి రావడం చాలా సంతోషకరమని ఈ సందర్భంగా గ్రామస్తులకు తెలియజేశారు. అలాగే మా మా గ్రామం పై మీ యొక్క శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ దృష్టి ఉండాలని వారిని ఈ సందర్భంగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పోచంపల్లి సాంబయ్య, గోల్కొండ పోశాలు, రొడ్డ భద్రయ్య, మాజీ సర్పంచ్ కేతపాక లింగయ్య, జవ్వాజి తిరుపతి, మాచర్ల సాంబయ్య,చెల్పూరి రవి ఆరెపల్లి రాజేందర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం

**ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు సాంబయ్య**



భూపాలపల్లి, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): జయశంకర్ గణపురం మండల పరిధిలో నూతనంగా ఎన్నుకోబడిన ముదిరాజ్ సర్పంచులు కొండాపురం గ్రామ సర్పంచ్ మద్దెల విజయ అశోక్ వెంకటేశ్వర్లపల్లి సర్పంచ్ ముప్పిడి నాగరాజు లను మరియు వార్డు సభ్యులకు ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు చాడ కిష్టాస్వామి ముదిరాజ్ మత్స్య శాఖ కార్యదర్శి కొంతం గణపతి మత్స్య శాఖ డైరెక్టర్ గూల్లా రాజకుమార్ మునిగాల రమేష్ సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జి జోడు ప్రదీప్ నాయకులు గంగారావేణి నరేందర్ తీగల శ్రీకాంత్ కీర్తి రాజు అచ్చునురి సంపత్ బొల్లా గణేష్ చాగర్తి శ్రీనివాస్ మునిగాలా దయాకర్ మేడి చందు తదితరులు పాల్గొన్నారు.

# మద్ది మేడారం జాతర ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ జిల్లా, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): నల్లబెల్లి మండలంలోని మద్ది మేడారంలో జనవరి 28, 29, 30 తేదీల్లో జరగనున్న జాతర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సత్య శారద బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్రంగా సమీక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాతరను సజావుగా నిర్వహించేందుకు అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా రోడ్ల అభివృద్ధి, లైటింగ్ ఏర్పాటు, ఆలయ పరిసరాల కలరింగ్ పనులు, అత్యవసర సేవల కోసం మెడికల్ క్యాంపుల ఏర్పాటు, భక్తులకు అవసరమైన త్రాగునీటి వసతులు, వాహన రద్దీని నియంత్రించేందుకు పార్కింగ్ స్థలాల కేటాయింపు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో విస్తృతంగా చర్చించారు. అలాగే మద్ది మేడారం ప్రధాన పూజారి దురిశెట్టి నాగరాజు గారితో మాట్లాడి జాతర నిర్వహణకు కావలసిన అవసరాలను తెలుసుకున్నారు. గత జాతర నిర్వహణ చేసిన ఏర్పాటును పరిశీలించి, ఈ జాతరకు చేసే ఏర్పాట్ల నివేదికలు సమర్పించాలని నల్లబెల్లి తహసిల్దార్ ను ఆదేశించారు. అన్ని శాఖల సమన్వయంతో భక్తులకు సౌకర్యవంతమైన, సురక్షితమైన జాతర నిర్వహణ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ఇజ్జగిరి, నాగరాజుపల్లి సర్పంచ్ ఎరుకలి లలిత, నల్లబెల్లి ఎమ్మార్వో ముప్పు కృష్ణ, ఎంపీడీవో శుభం నివాస్, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# చలి కాలంలో ఉద్యాన పంటలపై రైతులకు అవగాహన



మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): బుధవారం మహబూబాబాద్ జిల్లాలో పలు మండలాలలో ఉద్యాన, కూరగాయలు, పండ్ల తోటలు, మిరప, పుచ్చ, బొప్పాయి వంటి పలు పంటలను జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న పరిశీలించి ప్రస్తుత చలి వాతావరణం, మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో తీసుకోవలిసిన మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన పరిచారు. బూడిద బూజు తెగులు, తెల్లదోమ, పేను బంక, తదితర రసం పీల్చే వాటి నుండి ఉద్యాన పంటలను సకాలంలో సంరక్షించుకోవాలని తెలిపారు. రైతులు ఎత్తు మడులు, మల్చింగ్, సేంద్రియ ఎరువులు, ఫెర్టిగేషన్, వేప నూనె, పంట మార్పిడి తదితర విషయాలను పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# భారీ ర్యాలీతో దద్దరిల్లిన ఎల్బీనగర్

**విద్యార్థులతో బీసీ సంక్షేమ సంఘం నిరసన ప్రదర్శన**
**ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆర్. కృష్ణయ్య సమరశంఖం**
**విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దని ఆగ్రహం**



హైదరాబాద్, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న ప్రభుత్వ తీరును నిరసిస్తూ రాష్ట్ర బీసీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లో భారీ ఆందోళన కార్యక్రమం చేపట్టారు. కొత్తపేట చౌరస్తా నుండి ఎల్బీనగర్ వరకు వేలాది మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్.కృష్ణయ్య ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సుమారు రూ.6,000 కోట్లు పేరుకుపోయాయని తెలిపారు. ప్రభుత్వం ఈ బకాయిలను మొత్తం చెల్లించకుండా, మొన్నటి బడ్జెట్ విడుదలలో కేవలం రూ.37 కోట్లు మాత్రమే విడుదల చేసి చేతులు దులుపుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది బీసీ విద్యార్థులను ఘోరంగా అవమానించడమేనని, వారికి ప్రభుత్వం చేస్తున్న తీరని అన్యాయమని మండిపడ్డారు. ఖజానాలో డబ్బులు లేవని సాకులు చెబుతున్న ప్రభుత్వం.. మూసీ నది సుందరీకరణకు, ఫోర్త్ సిటీ నిర్మాణానికి, స్పోర్ట్స్ కోసం వేల కోట్లు ఎలా ఖర్చు చేస్తోందని ఆర్.కృష్ణయ్య సూటిగా ప్రశ్నించారు. మూసీలో పోయడానికి మీ దగ్గర వేల కోట్లు ఉంటాయి. కానీ పేద విద్యార్థుల చదువులకు, వారి భవిష్యత్తుకు మాత్రం చిల్లిగవ్వ ఉండదా.. అని ప్రభుత్వాన్ని నిలదీశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ ఫీజులు చెల్లించకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు తాను చేసిన పోరాట ఫలితంగానే, పేద విద్యార్థుల కష్టాలను గుర్తించి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రకటించి న్యాయం చేశారని కృష్ణయ్య గుర్తుచేశారు. కానీ నేడు ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఆపుతున్నారని, దీనివల్ల ఎంతోమంది చదువుకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఇదే నిర్లక్ష్య వైఖరిని కొనసాగిస్తే రాబోయే రోజుల్లో విద్యార్థులంతా ఏకమై ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. బకాయిలు మొత్తం విడుదల చేసేంత వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# చేనేత సంక్షోభంపై కవిత గళం

హైదరాబాద్, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): మగ్గాన్నే నమ్ముకున్న చేనేత కార్మికులు తీవ్ర సంక్షోభంలో పడ్డారని తెలంగాణ జాగృతి చీఫ్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆమె నేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ భూదాన్ పోచంపల్లిలో స్థానిక చేనేత కార్మికులతో కలిసి ధర్నాలో పాల్గొన్నట్లుగా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. మగ్గాన్ని నమ్ముకుని జీవనోపాధి పొందుతున్న వీరి జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోందని ఆమె తీవ్ర ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూలు సబ్సిడీ, థ్రిఫ్ట్ స్కీం, నేతన్నకు చేయూత వంటి ముఖ్యమైన పథకాలను కొనసాగించకుండా ప్రస్తుత ప్రభుత్వం నేతన్న నడ్డి విరిచిందని ఆరోపించారు. అంతేకాకుండా, చేనేత కార్మికుల రుణమాఫీ కోసం రూ.33 కోట్లు విడుదల చేశామని ప్రభుత్వం ప్రకటించినా కొందరికి మాత్రమే రుణమాఫీ అయిందని కానీ వారు లక్షల్లో ఉన్నారని అన్నారు. ఈ రేవంత్ సర్కారుకు చేనేత కార్మికుల అభివృద్ధిపై ఏ మాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. నూలు సబ్సిడీ, థ్రిఫ్ట్ స్కీం, నేతన్నకు చేయూత వంటి పథకాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. పోచంపల్లి చేనేత కళ దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిందని గుర్తు చేశారు. అయితే, ప్రభుత్వ సహకారం, ప్రోత్సాహం లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నార. ప్రభుత్వం తక్షణమే స్పందించి, చేనేత కార్మికులకు న్యాయం చేయాలని వారి డిమాండ్లను పరిష్కరించని పక్షంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని కవిత హెచ్చరించారు.

# ఆరావళి రక్షణకై కేంద్రం సంచలన నిర్ణయం




న్యూ ఢిల్లీ, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆరావళి పర్వత ప్రాంతాల్లో మైనింగ్‌పై నిషేధం విధిస్తున్నట్లుగా ప్రకటించింది. అందుకు సంబంధించి పర్యావరణ శాఖ అధికారిక ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఇకపై ఆరావళి పర్వత శ్రేణుల్లో ఎలాంటి మైనింగ్ జరగబోదని స్పష్టం చేసింది. కాగా, ఆరావళి పర్వత శ్రేణులకు నష్టం కలిగేలా మైనింగ్ చేపట్టడంపై దేశవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమైన విషయం తెలిసిందే. నవంబర్ 20న దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆరావళి హిల్స్, రేంజెస్‌కు యూనిఫాం డెఫినిషన్ ఆమోదించింది. కమిటీ సిఫార్సుల ప్రకారం ఒక హిల్ స్థానిక భూమి నుంచి కనీసం 100 మీటర్లు ఎత్తు ఉండాలని నిర్ణయించారు. 500 మీటర్ల దూరంలో ఉన్న రెండు లేదా అంతకంటే ఎక్కువ హిల్స్‌తో కలిసి, మధ్యలో ఉన్న ప్రాంతాలు కూడా అందులో చేర్చారు. దీంతో అసలు వివాదం ఇక్కడే మొదలైంది. ఆరావళి యూనిఫాం డెఫినిషన్ ఆమోదం తర్వాత #SAVEARAVALI క్యాంపెయిన్ సోషల్ మీడియాలో బలంగా సాగింది. ఎన్విరాన్‌మెంటలిస్టులు, యాక్టివిస్టులు ఆరావళికి మరణం శాసనం రాశారంటూ ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో దేశ వ్యాప్తంగా ఈ అంశంపై విమర్శలు, ప్రదర్శనలు జరిగాయి. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గి ఆరావళిలో మైనింగ్‌ను నిషేధిస్తున్నట్లు ప్రకటించింది.

# నియామక ఉత్తర్వుల రద్దుకు హైకోర్టు నిరాకరణ




హైదరాబాద్, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణ డీజీపీగా జితేందర్ స్థానంలో శివధర్ రెడ్డిని నియమించిన విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వం జారీ చేసిన ఈ ఉత్తర్వులను రద్దు చేయాలని పలువురు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. దీంతో విచారణ చేపట్టిన హైకోర్టు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల రద్దుకు నిరాకరించింది. అయితే, డీజీపీ నియామక ప్రక్రియపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన కోర్టు, నిబంధనల ప్రకారం రెండు వారాల్లోగా అర్హులైన ఐపీఎస్ అధికారులతో కూడిన ప్యానెల్ లిస్టును యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగానే ఈ ప్యానెల్ జాబితా ఉండాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. యూపీఎస్సీ కి ప్యానెల్ లిస్టు పంపిన తర్వాత, ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర వివరణతో కూడిన కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు సూచించింది. డీజీపీ నియామకంలో పారదర్శకత ఉండాలని, సుప్రీంకోర్టు తీర్పులను ఉల్లంఘించకూడదని ఈ సందర్భంగా కోర్టు వ్యాఖ్యానించింది. తదుపరి విచారణను వచ్చే నెల (జనవరి) 20వ తేదీకి వాయిదా వేసింది. అప్పటిలోగా ప్యానెల్ ప్రక్రియ పూర్తి కావాలని ప్రభుత్వం భావిస్తోంది.

# తెలంగాణలో 2,322 నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీ

తెలంగాణ బ్యూరో, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో 2,322 నర్సింగ్ ఆఫీసర్ (స్టాఫ్ నర్స్) పోస్టుల భర్తీ ప్రక్రియలో మరో కీలక దశ పూర్తయింది. ఈ పోస్టులకు సంబంధించిన ఫస్ట్ ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ ను తెలంగాణ మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు విడుదల చేసింది. కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) రాసిన మొత్తం 40,423 మంది అభ్యర్థుల వివరాలను, వారు సాధించిన మార్కులతో సహా బోర్డు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. నియామక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు బోర్డు ప్రతి దశలోనూ అభ్యర్థుల నుంచి అభ్యంతరాలను స్వీకరిస్తోంది. సీబీటీ, కాంట్రాక్ట్/అవుట్‌సోర్సింగ్ సర్వీసు వెయిటేజీ మార్కులపై ఆగస్టులోనే ఒక దఫా అభ్యంతరాలను స్వీకరించి, అభ్యర్థుల సందేహాలను బోర్డు నివృత్తి చేసింది. తాజాగా విడుదల చేసిన ప్రొవిజనల్ మెరిట్ జాబితాపైనా అభ్యర్థులకు ఏవైనా సందేహాలు ఉంటే తెలిపేందుకు మరోసారి అవకాశం కల్పించింది. అభ్యర్థులు నేటి నుంచి ఈ నెల 27వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు బోర్డు వెబ్‌సైట్‌లో లాగిన్ అయి తమ అభ్యంతరాలను నమోదు చేసుకోవచ్చు. అభ్యర్థుల నుంచి వచ్చే అభ్యంతరాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం 'సెకండ్ ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్'ను విడుదల చేస్తామని, ఆ తర్వాత మెరిట్ ఆధారంగా 1:1.5 నిష్పత్తిలో అభ్యర్థులను సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు పిలుస్తామని బోర్డు వెల్లడించింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ అనంతరం, ఉద్యోగాలకు ఎంపికైన వారి తుది జాబితాను విడుదల చేయనున్నారు.

# విమానయాన రంగంలోకి రెండు కొత్త సంస్థలు

**అల్ హింద్ ఎయిర్, ఫ్లైఎక్స్‌ప్రెస్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్**
**2026 నుంచి సర్వీసులు ప్రారంభించేలా కేంద్ర మంత్రి వెల్లడి**



న్యూ ఢిల్లీ, డిసెంబర్ 24 (తీన్మార్ న్యూస్): దేశ పౌర విమానయాన రంగంలో కీలక పరిణామం చోటుచేసుకోబోతోంది. ఈ మేరకు కేంద్రం మరో రెండు కొత్త విమానయాన సంస్థలైన అల్ హింద్ ఎయిర్, ఫ్లైఎక్స్‌ప్రెస్ కు నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్లు జారీ చేసింది. దీంతో 2026లో ఆ రెండు ఎయిర్‌లైన్స్ సంస్థలు వాణిజ్య విమానాల కార్యకలాపాలు ప్రారంభించేందుకు మార్గం సుగమం అయింది. ఈ విషయాన్ని తాజాగా కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. గత వారంలో ఆయన మూడు కొత్త విమానయాన సంస్థలైన శంఖ్ ఎయిర్, అల్ హింద్ ఎయిర్, ఫ్లైఎక్స్‌ప్రెస్ బృందాలతో సమావేశమైనట్లుగా పేర్కొన్నారు. శంఖ్ ఎయిర్‌కు ఇంతకు ముందే ఎన్‌ఓసీ లభించగా, అల్ హింద్ ఎయిర్, ఫ్లైఎక్స్‌ప్రెస్ విమానయాన సంస్థలకు ఎన్‌ఓసీలు జారీ చేసినట్లుగా వెల్లడించారు. కాగా, కేరళ ఆధారిత అల్‌హింద్ గ్రూప్ దక్షిణ భారత రూట్లపై దృష్టి సారించి మొదట ఏటీఆర్ -72 టర్బోప్రాప్ విమానాలతో ప్రాంతీయ కార్యకలాపాలు ప్రారంభించనుంది. అనంతరం క్రమక్రమంగా అంతర్జాతీయ సేవలు విస్తరించే అవకాశం ఉంది. ఇక మరో విమానయాన సంస్థ ఫ్లైఎక్స్‌ప్రెస్ హైదరాబాద్ ఆధారిత అంతర్జాతీయ, దేశీయ కొరియర్, కార్గో సేవల కంపెనీతో కలిసి పనిచేస్తోంది. విమానాలు, రూట్లు వివరాలు ఇంకా పూర్తిగా అందుబాటులో లేవు. ఈ సంస్థలు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నుంచి ఎయిర్ ఆపరేటర్ సర్టిఫికెట్ పొందాల్సి ఉంది. ఆ తర్వాతే వాణిజ్య విమానాలను నడిపే అర్హత లభిస్తుంది.

# పీనట్ బటర్ ఆరోగ్యకరమైందేనా..?

## దీన్ని రోజుకు ఎంత తినాలి..? దీంతో ఎలాంటి లాభాలు కలుగుతాయి..?



మార్కెట్‌లో మనకు అనేక రకాల ఆహారాలు అందుబాటులో ఉన్నాయి. చాలా రకాల ఆహారాలు మనకు ప్రకృతి సహజసిద్ధంగా అందిస్తుంది. కొన్ని రకాల ఆహారాలను మనం తయారు చేసుకుని తింటాం. వాటిల్లో ఆరోగ్యకరమైనవి, అనారోగ్యకరమైనవి కూడా ఉంటాయి. అయితే ఆరోగ్యకరమైన ఆహారాల విషయానికి వస్తే వాటిల్లో పీనట్ బటర్ కూడా ఒకటి. పల్లీల నుంచి దీన్ని తయారు చేస్తారు. సాధారణంగా చాలా మంది దీన్ని అనారోగ్యకరమైన ఆహారం అని భావిస్తారు. ఎందుకంటే ఇందులో కొవ్వులు, ప్రోటీన్లు అధికంగా ఉంటాయి కనుక దీన్ని తినకూడదని, ప్రమాదమని అనుకుంటారు. కానీ ఇందులో నిజం లేదు. ఎందుకంటే పీనట్ బటర్ వాస్తవానికి ఆరోగ్యకరమైనదే. కానీ ఇందులో చక్కెరలు, అనారోగ్యకరమైన కొవ్వులు, ఉప్పు వంటి ఆహారాలను కలపకుండా తయారు చేసింది అయి ఉండాలి. అలాంటి పీనట్ బటర్‌నే మనం తినాల్సి ఉంటుంది. మార్కెట్‌లో చాలా రకాల పీనట్ బటర్ బ్రాండ్లు మనకు లభిస్తున్నాయి. కనుక వాటిని జాగ్రత్తగా ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది.

**ప్రోటీన్లు అధికం..**

ఎలాంటి కృత్రిమ పదార్థాలు, చక్కెర, ఉప్పు లాంటి పదార్థాలను కలపకుండా తయారు చేసిన పీనట్ బటర్ అయితేనే మనం ఉపయోగించాలి. అలాంటి పీనట్ బటర్‌ను తింటేనే ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయి. పీనట్ బటర్ మనకు అనేక లాభాలను అందిస్తుంది. ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనకు అనేక ప్రయోజనాలను అందిస్తాయి. మాంసాహారం తినని వారికి కావల్సిన ప్రోటీన్లను పీనట్ బటర్ అందిస్తుంది. ఇందులో వృక్ష సంబంధ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి కండరాల కణజాలానికి మరమ్మత్తులు చేస్తాయి. దీని వల్ల కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. శరీరానికి శక్తి లభిస్తుంది. పీనట్ బటర్‌ను తింటే ఆరోగ్యకరమైన కొవ్వులను పొందవచ్చు. ఇందులో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి మంచి కొవ్వుల జాబితాకు చెందుతాయి. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలో ఉంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

**కండరాల ఆరోగ్యానికి..**

పీనట్ బటర్‌లో విటమిన్ ఇ అధికంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది. దీని వల్ల క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. విటమిన్ ఇ వల్ల చర్మం సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంటుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. పీనట్ బటర్ ను తింటే అధిక మొత్తంలో మెగ్నిషియం లభిస్తుంది. ఇది కండరాలను దృఢంగా ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. నాడీ మండల వ్యవస్థ చురుగ్గా పనిచేసేలా చేస్తుంది. శరీరంలో శక్తి స్థాయిలను పెంచుతుంది. దీంతో ఉత్సాహంగా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. బద్దకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి. పీనట్ బటర్‌లో అనేక రకాల బి విటమిన్లు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ బి3 అధికంగా ఉంటుంది. ఇది మనం తిన్న ఆహారం సులభంగా శక్తిగా మారేందుకు దోహదం చేస్తుంది. దీని వల్ల శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి.

**హైబీపీ ఉన్నవారికి..**

పీనట్ బటర్‌లో అధికంగా ఉండే పొటాషియం బీపీని నియంత్రిస్తుంది. శరీరంలో సోడియం స్థాయిలను తగ్గించి బీపీ అదుపులో ఉండేలా చేస్తుంది. కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుతుంది. పీనట్ బటర్‌ను తింటే జింక్ కూడా అధిక మొత్తంలో లభిస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. దీని వల్ల సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ఈ విధంగా పీనట్ బటర్ మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అయితే మార్కెట్‌లో ఏ పీనట్ బటర్ పడితే దాన్ని కొనకూడదు. కృత్రిమ పదార్థాలు లేని పీనట్ బటర్‌ను కొని వాడితే మేలు జరుగుతుంది. ఇక దీన్ని రోజుకు 2 టేబుల్ స్పూన్లకు మించి తినకూడదు. అలర్జీలు ఉన్నవారు పీనట్ బటర్‌ను తినకూడదు. ఇలా జాగ్రత్తలను పాటిస్తూ దీన్ని తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు.


# పగుళ్లతో పరేషాన్!



శీతాకాలంలో వీచే చలిగాలులకు దగ్గు, జలుబు, జ్వరంతోపాటు పిల్లల్లో పెదాలు పొడిబారడం, పెద్దల్లో పాదాలకు పగుళ్లు రావడం లాంటి సమస్యలు తరచుగా కనిపిస్తాయి. కాలి మడమల్లో పగుళ్లు సాధారణమే అయినా నివారణ చర్యలు తీసుకోకపోతే సమస్య తీవ్రమవుతుంది. సహజంగానే పాదాల చర్మంలో నూనె గ్రంథులు తకువగా ఉంటాయి. శీతాకాలంలో ఈ నూనెలు మరింత తగ్గడంతో మడమల దగ్గర పగుళ్లు ఏర్పడతాయి. వయసు పెరిగే కొద్దీ చర్మం దాని స్థితిస్థాపకతను కోల్పోతుంది. సహజ నూనెల ఉత్పత్తి సైతం తగ్గుతుంది. దీనివల్ల పెద్దవాళ్లలో ఈ సమస్య తీవ్రంగా ఉంటుంది.

మరోవైపు వాతావరణం చల్లగా ఉండటం, తగినంత నీరు తాగకపోవడం మూలంగా శరీరంలో తేమ లోపించి మడమల పగుళ్లకు దారి తీస్తుంది. మడమలు పగిలిన భాగంలో చర్మం పొకులు పొకులుగా లేచి రాత్రి పూట పడుకున్నప్పుడు బెడ్ షీట్ తగిలినా నొప్పిలేస్తుంది. మట్టిలో తిరిగే వారికి బాధ మరింత ఎక్కువగా ఉంటుంది. ఈ పగుళ్ల సమస్యతో మహిళలే ఎకువగా ఇబ్బంది పడుతుంటారు. వీటి నుంచి మీ పాదాలు రక్షించుకోవడానికి రోజూ పాదాలను గోరువెచ్చటి నీటితో శుభ్రం చేసుకోవాలి. వాతావరణంతో సంబంధం లేకుండా సరిపడా నీళ్లు తాగాలి. దీనివల్ల చర్మం పొడిబారకుండా ఉంటుంది. రోజుకు రెండుసార్లు పాదాలకు మాయిశ్చరైజర్ రాసుకోవాలి. వృద్ధులు, మధుమేహ బాధితులు రాత్రిపూట సాక్స్‌లు ధరించడం వల్ల చలిగాలి నుంచి తప్పించుకోవచ్చు. వేడి నీటితో కాకుండా గోరు వెచ్చని నీటితో స్నానం చేయడం ఉత్తమం. ఆహారంలో ఒమేగా ఫ్యాటీ ఆమ్లాలు ఉండే విత్తనాలు, గింజలు, విటమిన్ సి కలిగిన పండ్లు తీసుకుంటూ తగిన జాగ్రత్తలు పాటిస్తూ ఉంటే పగుళ్లు మాయం అవుతాయి.

# చాట్‌బాట్‌తో.. ముప్పు!



ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రాక సంచలనం. వినియోగం ప్రభంజనం. సృష్టించిన ఉద్యోగుల పాలిట శాపం. అంతేకాదు వినియోగదారులకూ ఓ రోగమని ఇప్పుడిప్పుడే గుర్తిస్తున్నారు. ఏఐ ప్రభావం వల్ల మానసిక సమస్యలు వస్తున్నాయని సైకాలజిస్టులు హెచ్చరిస్తున్నారు. ఏఐ సాంకేతిక వినియోగం అన్ని రంగాల్లోకీ విస్తరించింది. ఇందులో సంభాషణ కోసం ఉపయోగించే చాట్‌బాట్‌ల వినియోగం మనుషుల ఆలోచన, ప్రవర్తనపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నదని గుర్తించారు.

సోషల్ మీడియా కంటెంట్‌కి భిన్నంగా ఆ వ్యక్తి అవసరం, ఆసక్తికి అనుగుణంగా సమాచారాన్ని సేకరించి ఇచ్చే చాట్‌బాట్‌లతో సంభాషణల్లో వక్రీకరణ, అర్ధ సత్యాలే ఉంటాయని ఇంతవరకూ గుర్తించారు. చాట్‌బాట్‌లు మనిషికి ఒక తోడులా సలహాలూ కూడా ఇస్తున్నాయి. ఈ డిజిటల్ సాహచర్యం మానసిక ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతున్నది.

కొంతమంది మానసికవ్యాధులకు ఏఐ చాట్‌బాట్‌ల వినియోగం కారణమవుతుందని కొన్ని అధ్యయనాలు గుర్తించాయి. ఈ చాట్‌బాట్‌లు చెప్పే ముచ్చట్లు ఆత్మహత్యల్ని ప్రేరేపిస్తున్నాయని మానసిక నిపుణులు చెబుతున్నారు. చాట్‌బాట్‌లు చెప్పే విషయాలు వినియోగదారులను ఏ మేరకు ప్రభావితం చేస్తున్నాయి, ఎంతమందిపై ఏ స్థాయిలో వీటి ప్రభావం ఉందో తెలుసుకునేందుకు ఇప్పటి వరకు కచ్చితమైన అధ్యయనాలు జరగలేదు. అందువల్ల ఏఐ చాట్‌బాట్‌ల ముచ్చట్లతో కాస్త జాగ్రత్తగా ఉండాలని సైకాలజిస్టులు హెచ్చరిస్తున్నారు.

# రోజూ ఈ ఆహారాలను తినండి..

## మీ జుట్టు వేగంగా పెరుగుతుంది.. జుట్టు అసలు రాలదు..



ప్రస్తుతం చాలా మంది అనేక రకాల జుట్టు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. వాటిల్లో జుట్టు రాలడం కూడా ఒకటి. జుట్టు రాలిపోయేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. థైరాయిడ్, ఒత్తిడి, ఆందోళన, కాలుష్యం, దీర్ఘకాలిక వ్యాధులు ఉండడం, మందులను అధికంగా వాడడం వంటి వాటితోపాటు పోషకాహార లోపం వల్ల కూడా ఈ సమస్య వస్తుందని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుతం చాలా మంది సరైన ఆహారాలను తినడం లేదు. బయటి ఫుడ్‌ను ఎక్కువగా తింటున్నారు. దీని కారణంగా చాలా మందిలో పోషకాహార లోపం సమస్య తలెత్తుతోంది. ఇది జుట్టు రాలేందుకు కారణం అవుతోంది. అయితే రోజూ మనం తినే ఆహారాల విషయంలో పలు మార్పులు చేసుకుంటే జుట్టు రాలే సమస్యను చాలా సులభంగా తగ్గించుకోవచ్చు. మనం తినే ఆహారాలే మన జుట్టు పెరుగుదలను ప్రభావితం చేస్తాయి. కనుక పోషకాలు ఉండే ఆహారాలను తినాల్సి ఉంటుంది.

**ఆకుకూరలు..**

జుట్టు రాలిపోయేందుకు ప్రధాన కారణం మన శరీరంలో తగినంత మోతాదులో మినరల్స్ లేకపోవడమే అని చెప్పవచ్చు. ముఖ్యంగా ఫోలేట్, ఐరన్‌తోపాటు విటమిన్లు ఎ, సి తక్కువగా ఉండడం లేదా లోపం వల్ల జుట్టు రాలిపోతుంది. కనుక ఈ పోషకాలు మనకు లభించేలా చూసుకోవాలి. ఇందుకు గాను రోజూ పాలకూర జ్యూస్‌ను తాగాలి. పాలకూరలో అధికంగా పోషకాలు ఉంటాయి. ఇందులో ఉండే విటమిన్లు ఎ, సి, క్యాల్షియం, ఐరన్, యాంటీ ఆక్సిడెంట్లు జుట్టు పెరుగుదలకు దోహదం చేస్తాయి. కనుక రోజూ పాలకూర జ్యూస్‌ను తాగుతుంటే ఫలితం ఉంటుంది. అలాగే రోజూ దాల్చిన చెక్కను ఆహారంలో భాగం చేసుకుంటే జుట్టు పెరుగుదలకు ఎంతో దోహదం చేస్తుంది. దాల్చిన చెక్క పొడిని మీరు తినే ఆహారాలపై చల్లి తినవచ్చు. లేదా ఈ చెక్కను నీటిలో వేసి మరిగించి తాగవచ్చు. దీని వల్ల కేవలం జుట్టు పెరగడమే కాకుండా షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్ అదుపులో ఉంటాయి.

**గింజలు, విత్తనాలు..**

ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉండే గింజలు, విత్తనాలను రోజూ తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ముఖ్యంగా బాదంపప్పు, పిస్తా, వాల్ నట్స్, జీడిపప్పు, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలు, అవిసె గింజలు, చియా సీడ్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు జుట్టు పెరుగుదలకు దోహదం చేస్తాయి. అలాగే గుండెను కూడా ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ గింజలు, విత్తనాల్లో విటమిన్ ఇ కూడా అధికంగానే ఉంటుంది. ఇది జుట్టును సంరక్షిస్తుంది. శిరోజాలు పెరిగేలా చేస్తుంది. అలాగే సోయాబీన్ ఉత్పత్తులను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలి. సోయా టోఫు, సోయా పాలు, సోయా గింజలను తీసుకోవాలి. వీటిల్లో ఉండే క్యాల్షియం, ఐరన్, ఇతర పోషకాలు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. జుట్టు ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి.

**కోడిగుడ్లు, చేపలు..**

రోజూ ఒక కోడిగుడ్డును ఆహారంలో భాగం చేసుకుంటే శరీరానికి బయోటిన్ అధికంగా లభిస్తుంది. ఇది జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. కోడిగుడ్లలో ప్రోటీన్లు, జింక్, సెలీనియం అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి కూడా శిరోజాలను సంరక్షిస్తాయి. అలాగే వారంలో కనీసం 2 సార్లు చేపలను తింటున్నా ఉపయోగం ఉంటుంది. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, ఇతర ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, విటమిన్ డి ఉంటాయి. ఇవన్నీ జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. ఇలా ఆయా ఆహారాలను రోజూ తీసుకుంటే జుట్టు రాలడాన్ని తగ్గించుకోవచ్చు. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే అన్ని పోషకాలు లభించి ఆరోగ్యంగా ఉంటారు. ఇతర అనారోగ్య సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు.

# సెంచరీలతో దుమ్ముదులిపిన కోహ్లి, రోహిత్‌శర్మ



### ప్రారంభమైన విజయ్ హజారే ట్రోఫీ

### పరుగుల వరద పారించిన దిగ్గజాలు

భారత దేశవాళీ వన్డే టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. తొలి రోజే టీమ్ ఇండియా దిగ్గజాలు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ తమ బ్యాట్‌లతో మైదానంలో పరుగుల వరద పారించారు. ఒకవైపు విరాట్ కోహ్లి అంతర్జాతీయ స్థాయి మైలురాయిని అధిగమించగా, మరోవైపు రోహిత్ శర్మ తన ట్రేడ్ మార్క్ ఇన్నింగ్స్‌తో అభిమానులను ఉర్రూతలూగించారు.ఢిల్లీ తరఫున బరిలోకి దిగిన విరాట్ కోహ్లి ఆంధ్రప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేశారు. ఈ మ్యాచ్‌లో కేవలం ఒక్క పరుగు తీయడం ద్వారా విరాట్ లిస్ట్-ఎ క్రికెట్‌లో 16,000 పరుగుల చారిత్రక రికార్డు మైలురాయిని చేరుకున్నారు. సచిన్ టెండూల్కర్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో భారతీయ బ్యాట్స్‌మన్‌గా విరాట్ కోహ్లి చరిత్ర సృష్టించారు. ప్రపంచవ్యాప్తంగా ఈ మైలురాయిని అందుకున్న 9వ ఆటగాడు కోహ్లి కావడం విశేషం. 299 పరుగుల లక్ష్యఛేదనలో కోహ్లి కేవలం 83 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశారు. 110 బంతుల్లో 131 పరుగులు చేసి వెనుదిరిగాడు కోహ్లి. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ టీమ్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది.సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడారు. కేవలం 61 బంతుల్లోనే సెంచరీ మార్కును అందుకున్న రోహిత్, మొత్తంగా 94 బంతుల్లో 155 పరుగులు (18 ఫోర్లు, 9 సిక్సర్లు) సాధించి ఔట్ అయ్యారు. 237 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని రోహిత్ తన ఒంటిచేత్తో ఛేదించి ముంబైకి ఘనవిజయాన్ని అందించారు. జైపూర్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో రోహిత్‌ను చూడటానికి వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఈ మైలురాయిని అందుకున్న 9వ ఆటగాడు కోహ్లి కావడం విశేషం. 299 పరుగుల లక్ష్యఛేదనలో కోహ్లి కేవలం 83 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశారు. 110 బంతుల్లో 131 పరుగులు చేసి వెనుదిరిగాడు కోహ్లి. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ టీమ్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది.మరోవైపు



విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా ముంబై జట్టు తరఫున ఆడుతున్న రోహిత్ శర్మ, సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడారు. కేవలం 61 బంతుల్లోనే సెంచరీ మార్కును అందుకున్న రోహిత్, మొత్తంగా 94 బంతుల్లో 155 పరుగులు (18 ఫోర్లు, 9 సిక్సర్లు) సాధించి ఔట్ అయ్యారు. 237 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని రోహిత్ తన ఒంటిచేత్తో ఛేదించి ముంబైకి ఘనవిజయాన్ని అందించారు. జైపూర్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో రోహిత్‌ను చూడటానికి వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. దేశీయ 50 ఓవర్ల టోర్నమెంట్లు (విజయ్ హజారే వంటివి), అంతర్జాతీయ వన్డేలు రెండింటినీ కలిపి 'లిస్ట్-ఎ' క్రికెట్‌గా పరిగణిస్తారు. ఇందులో అత్యధిక పరుగుల రికార్డు ఇంగ్లాండ్ దిగ్గజం గ్రాహం గూచ్ (22,000 పైచిలుకు) పేరిట ఉంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఇద్దరు కలిసి తమ జట్ల కోసం ఇరువురు సెంచరీలతో ఆకట్టుకున్నారు. ఈ ఇద్దరు దిగ్గజాలు ఫామ్‌లోకి రావడం భారత క్రికెట్ అభిమానులకు పెద్ద పండగ లాంటి వార్త.

## కోహ్లి 16 వేల పరుగుల మైలురాయి

భారతదేశ దేశీయ వన్డే టోర్నమెంట్ అయిన విజయ్ హజారే ట్రోఫీలో ఈసారి చాలా మంది సూపర్ స్టార్ ఆటగాళ్లు ఆడుతున్నారు. బుధవారం నుంచే ఈ దేశీయ టోర్నమెంట్ ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌లో దిగ్గజ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లి ఢిల్లీ జట్టులో సభ్యుడు. ఇక హిట్ మ్యాన్‌గా పేరుగాంచిన రోహిత్ శర్మ ముంబై తరపున ఆడుతున్నాడు. విరాట్ కోహ్లి ఢిల్లీ తరపున ఆడుతూ 83 బంతుల్లో సెంచరీ సాధించాడు. ఛేజ్ మాస్టర్ ఆంధ్రతో జరిగిన మ్యాచ్ లో 299 పరుగుల లక్ష్యాన్ని ఛేదిస్తూ 9 ఫోర్లు, 3 సిక్సర్ల సహాయంతో సెంచరీ పూర్తి చేశాడు. ఇక ముంబై తరపున సిక్కింతో జరిగిన మ్యాచ్ లో 237 పరుగుల లక్ష్యాన్ని ఛేదిస్తూ రోహిత్ శర్మ 71 బంతుల్లో సెంచరీ సాధించాడు. రోహిత్ కేవలం 94 బంతుల్లో 155 పరుగుల భారీ ఇన్నింగ్స్ ఆడాడు. హిట్ మ్యాన్ బ్యాట్ నుంచి 18 ఫోర్లు, 9 సిక్సర్లు వచ్చాయి. విరాట్ కోహ్లి 101 బంతుల్లో 131 పరుగులతో నాటౌట్‌గా ఉన్నాడు. అతను 14 ఫోర్లు, 3 సిక్సర్లు కొట్టాడు. ఇంకా ఢిల్లీకి గెలవడానికి 25 పరుగులు కావాల్సిన టైంలో విరాట్ అవుట్ అయ్యాడు. అతని వికెట్‌ను సత్యనారాయణరాజు తీశాడు. ఆ జట్టులో ఆడుతున్న నితీష్ రాణా ఫిఫ్టీ కొట్టాడు. ఇక రోహిత్ శర్మ జట్టు మ్యాచ్ గెలిచింది. రోహిత్ 155 పరుగులు చేసి క్యాచ్ అవుట్ అయ్యాడు. రోహిత్ కేవలం 61 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. రోహిత్ శర్మ తన సెంచరీ ఇన్నింగ్స్‌లో 8 సిక్సర్లు, 9 ఫోర్లు కొట్టాడు. జైపూర్‌లో జరుగుతున్న ముంబై వర్సెస్ సిక్కిం మ్యాచ్‌ను చూడటానికి రోహిత్ శర్మ కోసం చాలా మంది ప్రేక్షకులు తరలివచ్చారు. ఢిల్లీ తరపున కేవలం ఒక పరుగు చేయడంతోనే విరాట్ కోహ్లి లిస్ట్ ఏ క్రికెట్ లో 16 వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు. ఈ మ్యాచ్ కు ముందు వరకు విరాట్ ఖాతాలో 342 లిస్ట్ ఏ మ్యాచ్ లలో 15999 పరుగులు ఉన్నాయి. విరాట్ ఇప్పుడు సచిన్ టెండూల్కర్ తర్వాత లిస్ట్ ఏ మ్యాచ్‌లలో 16 వేల పరుగుల మైలురాయిని అందుకున్న రెండో భారతీయుడిగా నిలిచాడు. ఇక ప్రపంచంలో ఈ ఘనత సాధించిన 9వ బ్యాట్స్ మెన్ గా నిలిచాడు. ఇంగ్లాండ్ మాజీ దిగ్గజం గ్రాహం గూచ్ లిస్ట్ ఏ క్రికెట్ లో అత్యధిక పరుగులు చేసిన రికార్డును కలిగి ఉన్నాడు. గూచ్ ఖాతాలో 22 వేలకు పైగా పరుగులు ఉన్నాయి. దేశీయ 50 ఓవర్ల మ్యాచ్ లు, వన్డే ఇంటర్నేషనల్ పరుగులు లిస్ట్ ఏ మ్యాచ్ లలో చేరుస్తారు.

## 36 బంతుల్లో సెంచరీ.. 54 బంతుల్లో 150..


### విజయ్ హజారే ట్రోఫీలో వైభవ్ సూర్యవంశీ బీభత్సం



బీహార్ సంచలనం 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ దేశవాళీ క్రికెట్‌లో మరోసారి చరిత్ర సృష్టించాడు. విజయ్ హజారే ట్రోఫీ 2025-26లో భాగంగా అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఈ క్రమంలో దక్షిణాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్ పేరిట ఉన్న వరల్డ్ రికార్డును కేవలం 10 బంతుల తేడాతో బద్దలు కొట్టాడు. రాంచీలోని జేఎస్‌సీఏ ఓవల్ మైదానంలో అరుణాచల్ ప్రదేశ్‌పై వైభవ్ సూర్యవంశీ విధ్వంసం సృష్టించాడు. కేవలం 84 బంతుల్లో 190 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్‌లో 16 ఫోర్లు, 15 భారీ సిక్సర్లు ఉన్నాయి. 226 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన వైభవ్, కేవలం 36 బంతుల్లోనే తన సెంచరీ పూర్తి చేశాడు. ఇది విజయ్ హజారే ట్రోఫీ చరిత్రలో రెండో వేగవంతమైన సెంచరీగా రికార్డులకు ఎక్కింది. కొద్దిలో డబుల్ సెంచరీ మిస్ అయినప్పటికీ, అతను సృష్టించిన ప్రభంజనం మాత్రం మామూలుగా లేదు. లిస్ట్-ఏ క్రికెట్‌లో అతివేగంగా 150 పరుగుల మార్కును అందుకున్న ఆటగాడిగా వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు చరిత్ర సృష్టించాడు. గతంలో ఈ రికార్డు ఏబీ డివిలియర్స్ పేరిట ఉండేది. డివిలియర్స్ 2015 ప్రపంచకప్‌లో వెస్టిండీస్‌పై 64 బంతుల్లో 150 పరుగులు పూర్తి చేశాడు. అయితే, వైభవ్ కేవలం 54 బంతుల్లోనే 150 పరుగుల మైలురాయిని చేరుకుని, డివిలియర్స్ కంటే 10 బంతులు తక్కువ ఆడి ఈ వరల్డ్ రికార్డును తన సొంతం చేసుకున్నాడు. కేవలం 14 ఏళ్ల 272 రోజుల వయసులోనే లిస్ట్-ఏ క్రికెట్‌లో సెంచరీ సాధించిన అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా వైభవ్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఇప్పటి వరకు ఏ ప్రొఫెషనల్ వన్డే టోర్నీలోనూ ఇంత చిన్న వయసులో ఎవరూ సెంచరీ చేయలేదు. ఇటీవలే ఐపీఎల్ వేలంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు ఇతడిని భారీ ధరకు కొనుగోలు చేయగా, ఈ ఇన్నింగ్స్‌తో తానెందుకు స్పెషలో వైభవ్ మరోసారి నిరూపించుకున్నాడు. అండర్-19 ఆసియా కప్ ఓటమి బాధ నుంచి త్వరగానే కోలుకుని, సీనియర్ స్థాయిలో ఈ అద్భుత ప్రదర్శన చేయడం విశేషం.

## సూర్యకుమార్ వల్లే శుభ్‌మన్ గిల్‌పై వేటు

### మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప విమర్శ



టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కారణంగానే శుభ్‌మన్ గిల్‌పై వేటు పడిందని మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప అన్నాడు. ఇద్దరూ ఫామ్‌లో లేని ఆటగాళ్లను కొనసాగించడం జట్టుకు శ్రేయస్కారం కాదనే భారత సెలెక్టర్లు ఈ నిర్ణయం తీసుకున్నారని అభిప్రాయపడ్డాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 బరిలోకి దిగే భారత జట్టును ఇటీవల బీసీసీఐ ప్రకటించిన సంగతి తెలిసిందే.రెగ్యులర్ టీ20 టీమ్‌లో రెండు మార్పులు చేసిన సెలెక్టర్లు.. మిగతా జట్టును కొనసాగించారు. పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడిన వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను తప్పించి ఇషాన్ కిషన్‌ను బ్యాకప్ వికెట్ కీపర్ కమ్ ఓపెనర్‌గా ఎంపిక చేశారు. జితేశ్ శర్మను తప్పించి రింకూ సింగ్‌ను తీసుకున్నారు. అక్షర్ పటేల్‌కు తిరిగి వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. తాజాగా ఈ టీమ్ గురించి మాట్లాడిన రాబిన్ ఊతప్ప.. సూర్య వల్లే గిల్‌పై పక్కనపెట్టాల్సి వచ్చిందన్నాడు. 'ప్రపంచకప్ నేపథ్యంలో జట్టులో ఫామ్‌లో లేని ఒక్క ఆటగాడిని మాత్రమే కొనసాగించవచ్చు. అంతకంటే ఎక్కువ మందిని తీసుకుంటే జట్టుకు ఇబ్బందులు ఎదురవుతాయి. సూర్యకుమార్ యాదవ్ ఈ మధ్య అంతగా పరుగులు చేయడం లేదు. అందుకే శుభ్‌మన్ గిల్ జట్టులో చోటు దక్కలేదని నా అభిప్రాయం. సూర్య ఫామ్‌లో లేడని నేను చెప్పలేను. కానీ అతను పరుగులు చేయడం లేదు. శుభ్‌మన్ గిల్ మాత్రం ఫామ్‌లో లేడు. అతను పరుగులు చేయడానికి ఇబ్బంది పడుతున్నాడు. శుభ్‌మన్ గిల్ కాస్త గందరగోళంగా కనిపిస్తున్నాడు. సౌతాఫ్రికాతో సిరీస్‌లో లుంగి ఎంగిడి అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అతను శుభ్‌మన్ గిల్‌ను తన బంతులతో ఇబ్బంది పెట్టాడు.టీ20 ప్రపంచకప్ జట్టును చూసి నేను షాకయ్యా. నిద్రలోంచి మేల్కొని నా ఫోన్ చూశాం. నేను చాలా ఆనందపడ్డా. వారు నిజంగా అద్భుతమైన జట్టును ఎంపిక చేశారు. అయితే వారు ముందుగా గిల్‌ను టీ20 జట్టుకు వైస్ కెప్టెన్‌గా ప్రకటించకుండా ఉండాల్సింది.'అని రాబిన్ ఊతప్ప అభిప్రాయపడ్డాడు.

## రిషబ్ పంత్‌కు అమిత్ మిశ్రా స్ట్రాంగ్ వార్నింగ్

టీమిండియా స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ ఆటతీరుపై మాజీ స్పిన్నర్ అమిత్ మిశ్రా సంచలన వ్యాఖ్యలు చేశారు. పంత్ తన బ్యాటింగ్ శైలిని మార్చుకోకపోతే జట్టులో చోటు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. 2018లో అరంగేట్రం చేసిన పంత్, టెస్టుల్లో అద్భుతమైన రికార్డులు కలిగి ఉన్నప్పటికీ, నిలకడలేమి అతనికి శాపంగా మారిందని మిశ్రా అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు పంత్ అంటే కుర్రాడు, తప్పులు చేస్తాడులే అని సరిపెట్టుకునే వాళ్లమని, కానీ ఇప్పుడు అతనికి 28 ఏళ్లు వచ్చాయని మిశ్రా గుర్తు చేశారు. "రిషబ్ 2018 నుంచి జట్టులో ఉన్నాడు. ఇప్పుడు అతన్ని యంగ్ ప్లేయర్ అని అనలేము. కెరీర్‌లో ఒక స్థాయికి వచ్చాక పరిస్థితులకు తగ్గట్టుగా ఆటను మార్చుకోవడం చాలా అవసరం. కానీ పంత్ మాత్రం పదే పదే ఒకే రకమైన పొరపాట్లు చేస్తూ వికెట్ పారేసుకుంటున్నాడు" అని ఒక పాడ్‌కాస్ట్‌లో మిశ్రా విమర్శించారు. అంతర్జాతీయ క్రికెట్‌లో ప్రత్యర్థి జట్లు ఆటగాళ్ల బలహీనతలను లోతుగా విశ్లేషిస్తాయని మిశ్రా హెచ్చరించారు. "నువ్వు ఏ బంతిని అటాక్ చేస్తావు, ఏ బంతిని ఆడలేవు అనేది ప్రత్యర్థులు గమనిస్తున్నారు. ప్రతిసారీ నేను ఇలాగే ఆడతాను.. ఇదే నా స్టైల్ అంటే కుదరదు. అలా మొండిగా ఉంటే మరో నాలుగు ఐదు మ్యాచ్‌లు ఆడిస్తారేమో కానీ, ఆ తర్వాత జట్టు నుంచి తప్పిస్తారు. వికెట్, పరిస్థితులకు తగ్గట్టుగా గేర్ మార్చడమే గొప్ప ఆటగాడి లక్షణం" అని పంత్‌కు సూచించారు. ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన హోమ్ టెస్ట్ సిరీస్‌లో భారత్ 0-2తో వైట్‌వాష్‌కు గురైంది. ఈ సిరీస్‌లో పంత్ బ్యాటర్‌గా కేవలం 49 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచాడు. శుభ్‌మన్ గిల్ గాయపడటంతో కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టినప్పటికీ, అటు బ్యాటింగ్‌లోనూ, ఇటు నాయకత్వంలోనూ పంత్ ఆశించిన మేర రాణించలేదు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ.. టర్నింగ్ ట్రాక్‌లు లేదా బౌన్స్ ఉండే పిచ్‌లపై ఒకే రకమైన షాట్లు ఆడటం వల్ల ప్రయోజనం ఉండదని మిశ్రా స్పష్టం చేశారు. రిషబ్ పంత్ టెస్టుల్లో 8 సెంచరీలు బాది భారత వికెట్ కీపర్లలో టాప్ రికార్డు సృష్టించాడు. అయితే వైట్ బాల్ క్రికెట్ లో అతని ప్రదర్శన అంతంతమాత్రంగానే ఉంది. ప్రస్తుతం టెస్ట్ జట్టులో వైస్ కెప్టెన్‌గా ఉన్నప్పటికీ, తన షాట్ సెలక్షన్‌ను మెరుగుపరుచుకోకపోతే త్వరలోనే అతడిపై బోర్డు కఠిన నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అమిత్ మిశ్రా విశ్లేషించారు.

## నా ఫేవరేట్ హీరోయిన్ కాజల్

### టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి

టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్, తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి తన ఫేవరేట్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ అని తెలిపాడు. తాజాగా పాన్ ఇండియా మూవీ ఛాంపియన్ ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొన్న నితీష్ కుమార్ రెడ్డి.. ఈ విషయాన్ని వెల్లడించాడు. ఛాంపియన్ హీరో రోషన్‌తో నితీష్ కుమార్ రెడ్డి సరదాగా చిట్ చాట్ చేశాడు. ఈ మూవీకి సంబంధించిన విషయాలతో పాటు వ్యక్తిగత ఇష్టాల గురించి మాట్లాడుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా ఛాంపియన్ రిలీజ్ అవుతుందని రోషన్ చెప్పగా.. తప్పకుండా చూస్తానని నితీష్ తెలిపాడు. ఈ ఇద్దరు స్నేహితుల్లా చాలా సరదాగా చిట్ చాట్ చేశారు.రోషన్ అనస్వర రాజన్ జంటగా ప్రదీప్ అద్వైతం రూపొందించిన పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్'. జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మించాయి. ఇప్పటికీ ఈ మూవీ టీజర్, ట్రైలర్, సాంగ్స్‌కు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ లభించింది.విజయ్ హజారే ట్రోఫీలో ఆంధ్ర జట్టుకు కెప్టెన్‌గా నితీష్ కుమార్ రెడ్డి వ్యవహరిస్తున్నాడు. బెంగళూరు వేదికగా ఢిల్లీతో ఆంధ్ర టీమ్ తొలి మ్యాచ్ ఆడుతుంది. ఢిల్లీ తరపున కోహ్లితో పాటు రిషభ్ పంత్ బరిలోకి దిగాడు.





# షూటింగ్ విరామంలో ఫ్యామిలీలో మహేశ్‌బాబు



సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా, కుటుంబానికి సమయం కేటాయించడంలో ఎప్పుడూ ముందుంటారన్న విషయం మరోసారి రుజువైంది. ఈ మంగళవారం మహేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి సరదాగా గడిపారు. దీనికి సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. షూటింగ్ హడావిడి లేకుండా పూర్తిగా రిలాక్స్ మూడ్‌లో కనిపిస్తున్న మహేష్ లుక్ అభిమానులను ఆకట్టుకుంటోంది. వైరల్ అవుతున్న ఫోటోల్లో మహేష్ బాబు చాలా సింపుల్ అయినప్పటికీ స్టైలిష్‌గా కనిపించారు. వైట్ షర్ట్, జీన్స్, తలపై క్యాప్‌తో క్యాజువల్ లుక్‌లో ఉన్న మహేష్ ముఖంలో చిరునవ్వు స్పష్టంగా కనిపిస్తోంది. కుటుంబంతో కలిసి గడిపే ఈ క్షణాలు ఆయనకు ఎంత రిలీఫ్ ఇస్తాయో ఆ ఫోటోలు చూస్తేనే అర్థమవుతోంది. ఎలాంటి ఆర్భాటాలు లేకుండా, పూర్తిగా సాదాసీదాగా ఈ ఫ్యామిలీ గ్యాదరింగ్ జరిగింది. ఈ ఫ్యామిలీ రీయూనియన్‌లో మహేష్ సతీమణి నమ్రతా శిరోద్కర్, సోదరీమణులు మంజుల ఘట్టమనేని, పద్మావతి ఘట్టమనేని సందడి చేశారు. అలాగే మంజుల భర్త సంజయ్ స్వరూప్, మేనల్లుళ్లు అశోక్ గల్లా, భారతి ఘట్టమనేని కూడా ఈ గ్యాదరింగ్‌లో పాల్గొన్నారు. అందరూ కలిసి దిగిన ఫోటోలు అభిమానులకు కన్నుల పండుగలా మారాయి. అయితే ఈ ఫుల్ హౌస్ సెలబ్రేషన్‌లో ఇద్దరు ముఖ్యమైన వ్యక్తులు మాత్రం కనిపించలేదు. వారే మహేష్ బాబు పిల్లలు గౌతమ్, సితార. గౌతమ్ ప్రస్తుతం ఉన్నత చదువుల కోసం అమెరికాలో ఉండటంతో ఈ గ్యాదరింగ్‌కు రాలేకపోయాడని సమాచారం. అలాగే సితార కూడా తన వ్యక్తిగత పనుల్లో బిజీగా ఉండటంతో ఈ ఫ్యామిలీ మీట్‌కు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. వీరిద్దరూ ఉంటే ఈ వేడుక మరింత ప్రత్యేకంగా ఉండేదని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.

# అనుమానాలపై క్లారిటీ ఇచ్చిన కియారా..



ప్రముఖ బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తోంది. ఈమధ్య పండంటి బిడ్డకు జన్మనిచ్చిన ఈమె ఇప్పుడిప్పుడే బయటకు వస్తూ.. పలు మీడియా ఇంటర్వ్యూలలో పాల్గొంటూ.. పలు విషయాలను అభిమానులతో పంచుకుంటోంది. ఈ క్రమంలోనే గత కొన్ని రోజులుగా ఈమె ప్రెగ్నెన్సీపై వస్తున్న వార్తలకు.. పెరిగిపోతున్న అనుమానాలకు తాజాగా స్పందించి క్లారిటీ ఇచ్చింది కియారా అద్వానీ. ఈ ఏడాది తెలుగులో రామ్ చరణ్ హీరోగా నటించిన గేమ్ చేంజర్ సినిమాలో నటించింది. ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఇక బాలీవుడ్లో హృతిక్ రోషన్ హీరోగా నటించిన వార్ 2 సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఈ సినిమా కూడా పెద్దగా విజయాన్ని అందించలేదు.. ఇక ఇందులో టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ కూడా కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఇకపోతే ఈ సినిమాలో ఈమె బికినీ ధరించింది. అదే సమయంలో ప్రెగ్నెంట్ కూడా.. దీంతో ఈమె బికినీ సన్నివేశాల కోసం ఏఐ ఉపయోగించారంటూ కొంతమంది కామెంట్లు చేశారు. దీనిపై కూడా ఆమె స్పందించింది. అసలు విషయంలోకి వెళ్తే తాజాగా ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కియారా అద్వానీ మాట్లాడుతూ.. "నేను ఎప్పుడు గర్భం దాల్చాను? ఎలా షూటింగ్స్ మేనేజ్ చేశాను? అని చాలామంది అనుమానపడ్డారు. అయితే నేను గర్భం దాల్చిన ఏడో నెల వరకు కూడా షూటింగ్స్ లో పాల్గొన్నాను. అయితే నేను గర్భం దాల్చానన్న విషయం కేవలం దర్శకుడు, నిర్మాతకు మాత్రమే తెలుసు. అంతలా జాగ్రత్తలు తీసుకొని నటించాను. ముఖ్యంగా షాట్ ముగిసిన ప్రతిసారి కారవాన్ లోకి వెళ్లి నా బిడ్డతో మాట్లాడేదాన్ని. కేవలం నటిస్తున్నాను.. భయపడకు అంటూ నా కడుపులో ఉన్న బిడ్డకు భరోసా ఇచ్చేదాన్ని.. అటు గర్భం దాల్చినపుడు ఏడు నెలల వరకు షూటింగ్స్ లో పాల్గొన్నాను. అలా పాల్గొన్న ప్రతిసారి చిత్ర బృందం నాకు ఎంతో సహాయపడింది" అంటూ తెలిపింది. అలాగే వార్ 2లో బికినీ సన్నివేశంపై వస్తున్న వార్తల గురించి మాట్లాడుతూ.. "దీనిని చాలామంది ఏఐ అనుకున్నారు. కానీ బికినీ ఫిజిక్ కోసం కఠోరమైన క్రమశిక్షణ కూడా పాటించాను.."అంటూ తెలిపింది. మొత్తానికైతే ఇన్ని రోజులు తన గర్భం గురించి వస్తున్న వార్తలకు క్లారిటీ ఇచ్చింది కియారా అద్వానీ



# ఆఖరికి సావే సచ్చిపోయింది

## మైసా ఫస్ట్ గ్లింప్స్ విడుదల

నాయికా ప్రధానమైన కథలకు కేరాఫ్‌గా మారిపోతున్నారు రష్మిక. 'ది గర్ల్‌ఫ్రెండ్' తర్వాత ఆమె ప్రధాన పాత్రధారిగా తెరకెక్కుతున్న మరో చిత్రం 'మైసా'. రవీంద్ర పుల్లె దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు . బ్యాక్‌గ్రౌండ్‌లో డైలాగులతో రష్మిక పాత్రను పరిచయం చేశారు. 'నా బిడ్డ ఊపిరి మోయలేక అగ్గే బూడిదైంది. నా బిడ్డను సంపలేక.. ఆఖరికి సావే సచ్చిపోయింది' అనే డైలాగులు ఆసక్తి కలిగిస్తున్నాయి. ప్రతీకారం తీర్చుకునే 'మైసా' పాత్రలో రష్మిక నటిస్తున్నట్లు గ్లింప్స్ ఆధారంగా తెలుస్తోంది. 'ది గర్ల్ ఫ్రెండ్' చిత్రంలో అమాయకమైన యువతిగా ఆకట్టుకున్న నేషనల్ క్రష్ రష్మిక మందన్న, ఇప్పుడు తన నెక్స్ట్ మూవీ 'మైసా' కోసం వెరైటీ అవతారంలో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.తాజాగా విడుదలైన యాక్షన్ గ్లింప్స్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఈ గ్లింప్స్‌లో రష్మిక కనిపించిన విధానం ఆమె కెరీర్‌లోనే తొలిసారి అని చెప్పాలి. ఒళ్లంతా రక్తం, తెగిపోయిన చేతి బేడీలు, చేతిలో గన్, కళ్లలో రగిలే కోపం? ఒక గిరిజన తిరుగుబాటు యువతిగా ఆమె ప్రెజెన్స్ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇప్పటివరకు రొమాంటిక్, ఫీల్ గుడ్, కమర్షియల్ పాత్రలతో అభిమానులను మెప్పించిన రష్మిక, ఈసారి పూర్తిగా రెబల్ యాక్షన్ మోడ్‌లోకి మారిపోయింది. గ్లింప్స్‌లో వినిపించే వాయిస్ ఓవర్ పాత్రలోని గాంభీర్యాన్ని మరింత పెంచగా, సంగీత దర్శకుడు జేక్స్ బిజోయ్ అందించిన పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ యాక్షన్ సీక్వెన్స్‌లకు ప్రాణం పోసింది. ప్రతి ఫ్రేమ్‌లో ఇంటెన్సిటీ కనిపిస్తూ, 'మైసా' ఓ సాధారణ యాక్షన్ సినిమా కాదని ఈ గ్లింప్స్ స్పష్టంగా చెబుతోంది. 'మైసా' అంటే 'అమ్మ' అని అర్థం. గోండు గిరిజన తెగల నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ సినిమా, అన్యాయానికి ఎదురు నిలిచే ఓ సహజ నాయకురాలి కథగా ఉండనున్నట్లు తెలుస్తోంది. స్వేచ్ఛ, పోరాటం, భావోద్వేగాల మేళవింపుతో ఈ చిత్రాన్ని ఓ పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాగా మలుస్తున్నారు. రష్మికతో పాటు, 'పుష్ప 2'లో విలన్ పాత్రతో మెప్పించిన తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తున్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, పలు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా విడుదలైన యాక్షన్ గ్లింప్స్‌తోనే 'మైసా'పై అంచనాలు భారీగా పెరిగాయి. రష్మిక కెరీర్‌లోనే అత్యంత ఫెరోషియస్, ఇంటెన్స్ పాత్రగా ఇది నిలవనుందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# నేటివిటీకి దగ్గరగా దండోరా కథ

## నేడు విడుదల కానున్న చిత్రం



శివాజీ, నవదీప్, బిందు మాధవి, రాహుల్ రామకృష్ణ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'దండోరా' మురళీకాంత్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా 25న గురువారం ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ మూవీ సెన్సార్ పూర్తి చేసుకుంది. 2.16 గంటల నిడివితో 'దండోరా' ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసిన సెన్సార్ బోర్డు చిత్ర బృందానికి 15 మార్పులు సూచించింది. ఇందులో వాడిన కొన్ని అసభ్య పదాలను కచ్చితంగా తొలగించాలని ఆదేశించింది. అలాగే సినిమా ప్రారంభంలో వాయిస్ ఓవర్‌తో ఇందులోని పాత్రలు కల్పితమని పేర్కొంటూ గమనిక ఇవ్వాలని సూచించింది. కొన్ని సన్నివేశాలను బ్లర్ చేయాలని ఆదేశించింది. విడుదల నేపథ్యంలో తాజాగా దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. మలయాళంలో ఎక్కువ కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలొస్తుంటాయి. అలా మన దగ్గర ఎందుకు రావనే ఆలోచనల్లో నుంచి ఈ కథ రాసుకున్నట్లు తెలిపారు. 'అందరూ టీజర్, పాటలు చూసి దీన్ని 'బలగం'తో పోలుస్తున్నారు. నిజానికి దానికి, దీనికి ఏ పోలిక లేదు. వ్యక్తి చనిపోయిన తర్వాత నుంచి ఆ శవాన్ని ఖననం చేసేవరకు ఈ కథ ఉంటుంది. ఆ శవాన్ని పూడ్చనీయకుండా ఓ ఊరి వాళ్లు ఎందుకు అడ్డుకున్నారు? అసలు ఆ ఊరి సమస్య ఏంటి? దానికి పరిష్కారం దొరికిందా? లేదా? అనే అంశాలతో దీన్ని రూపొందించాం' అని చెప్పారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463